

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 31 | అక్టోబర్ | 2025 | పేజీలు : 21


మొంథా పోత

ట్రైసిటి అతలాకుతలం

హనుమకొండ జిల్లాలో

229. 6 ఎంఎం వర్ష పాతం

వరంగల్ జిల్లా పరిధిలో సగటున

25 సెం. మీ వర్షపాతం నమోదు

చెరువులకు గండ్లు

పంట కన్నీరు!

కాలనీలను ముంచిన మొంథా

కాలనీలో ఇప్పటికి వరద నీరు

వాగులో దంపతులు గల్లంతు

వరదల్లో కొట్టుకుపోయిన యువతి



# కన్నీటి వ్యథ

వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కేఆర్ నాగరాజులువరద ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించిన హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, కమిషనర్, మేయర్ గుండు సుధారాణిలు

నేడు సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే





**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , అక్టోబర్ 30, మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ముఖ్యంగా ట్రైసిటి తో పాటు ఉమ్మడి జిల్లా అతలాకుతలం అయింది. నేడు వరంగల్ మీదుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. ఇకఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు ప్రాంతాలు జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి. వాగు ప్రవాహం లో దంపతులు కొట్టుకుపోగా, మిగతా 2లో..

## వాగులో దంపతులు గల్లంతు















2 లో

## నేడు వరంగల్ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించనున్న సీఎం

క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు

24×7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి


సీఎం రేవంత్ రెడ్డి

7 లో



## భీమదేవరపల్లిలో పర్యటించిన మంత్రి పొన్నం

దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన మంత్రి



## వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంది

అధైర్య పడవద్దు

రాష్ట్ర దేవాదాయ అటవీ ,పర్యావరణ శాఖ మంత్రి

కొండా సురేఖ

7 లో



## వరదలో కొట్టుకపోయిన ప్రేమ జంట

విషాదాన్ని మిగిల్చిన మొంథా తుఫాన్

యువతి కోసం గాలిస్తున్న ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం

చెట్టుకొమ్మను పట్టుకొని బయటపడ్డ యువకుడు



జఫర్ గడ్, అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: బుధ వారం రాత్రి బోళ్ల మత్తడి వద్ద వరదలో వర్ధన్నపేట మండ లం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బక్క శ్రావ్య, అనే యువతి, రంగారెడ్డి జిల్లాకు చెందిన బరిగల శివకుమార్ అనే యువకుడు వాగులో కొట్టుకుపోయిన సంఘటన

మిగతా 4లో..



## నందీశ్వరుడికి అభిషేకం

కాళేశ్వరం అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం క్షేత్రంలో కార్తీక బహుళ త్రయోదశి సోమవారం తేది 17 సాయంత్రం 6 గం. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రదోష కాలంలో నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించబడును. సమస్త దోష నివారణకు నందీశ్వరుడు అభిషేకం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నదని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఉప ప్రధానార్చకులు పనకంటి నగేష్ శర్మ పేర్కొన్నారు. ఆలయ అధికారులు నందీశ్వరుడి అభిషేకానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## వాగులో దంపతులు గల్లంతు

భీమదేవరపల్లి, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): సిద్దిపేట జిల్లాలోని అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వాగు ప్రవాహంలో దంపతులు కొట్టుకుపోయిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. భీమదేవరపల్లి మండల కేంద్రానికి చెందిన ఇసంపల్లి ప్రణయ్, కల్పన జంట అక్కన్నపేటకు అత్తమామలింటికి వెళ్తుండగా మల్లారం ప్రాంతంలో రోడ్డు దెబ్బతినడంతో మరో మార్గం ద్వారా ప్రయాణించగా వాగు దాటుతుండగా ప్రమాదం జరిగింది. ఉదయాన్నే రైతులకు చెరువు వద్ద బండి కనిపించడంతో విషయం బయటపడింది. పోలీసులు, గ్రామస్తులు మోత్కులపల్లి వాగు, సమీప చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు.

## భీమదేవరపల్లిలో పర్యటించిన మంత్రి పొన్నం

### దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన మంత్రి




భీమదేవరపల్లి, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి కల్వర్టు వద్ద వర్షం ఉధృతంగా కురిసిన నేపథ్యంలో అప్పని నాగేంద్రం అనే వ్యక్తి ప్రవాహానికి గురై దుర్మరణం చెందాడు. ఈ ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. మంత్రి గురువారం ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ప్రభుత్వ తరపున పూర్తి సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం గట్ల నర్సింగాపూర్ వద్ద భారీ వర్షంతో కల్వర్టు తెగిపోయిన ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ వాహనదారులు వెళ్లే ప్రయత్నం చేయకూడదని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. కల్వర్టు పూర్తిగా ధ్వంసమైన చోట హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించే దిశగా చర్యలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో పోలీసులు, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.



# కన్నీటి వ్యథ

మొదటి పేజీ తరువాయి..

వరదలో ప్రేమ జంట కొట్టుకుపోగా చెట్టుకొమ్మను పట్టుకొని యువకుడు బయటపడగా యువతి కోసం ఎస్డిఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. ఇక వరంగల్, హనుమకొండ, కాజీపేటలో కొన్ని ప్రాంతాలు చెరువులను తల పిస్తున్నాయి. వరంగల్ , హనుమకొండ లను అనుసంధానం చేసి హంటర్ రోడ్డు లో బొంది వాగులో ఉప్పొంగడం తో రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరంగల్ లో వంద కు పైగా కాలనీలు నీట మునిగాయి. రోడ్లు, నదులను తలపిస్తు న్నాయి. భద్రకాళి ఆలయానికి రాకపోకలు నిలిచిపోయాయి. కాపువాడ , 100 ఫీట్ల రోడ్డు పరిసర కాలనీలు , హంటర్ రోడ్డు, వివేక్ నగర్ , ప్రగతి నగర్, రామన్న పేట, ఉర్సు, సమ్మయ్య నగర్ , టిఎన్ జివో కాలనీ, పోతన రోడ్డు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచి పోయాయి. భద్రకాళి బండ్ నిర్మాణ పనుల సమయంలో కాలువ మూసి




వేయడంతో రామన్న పేట, పోతన రోడ్డు లో కాలువ నీరు ఉద్ధృతంగా చేరింది. ఈ వరద నీటిలో ప్రయాణిస్తున్న రెండు కార్లు మునిగి పోయా యి. కారులో ఉన్న ప్రయాణికులు బయటకు రాలేక సహాయం కోసం అర్తనాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు , రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని వారిని కాపాడినట్లు స్థానికులు తెలి పారు. అధికారులు ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. హనుమకొండ గోపాలపురం చెరువుకు గండి పడింది. దీంతో చెరువు సమీప ప్రాంత కాలనీలు నీట మునిగాయి. అమరావతి నగర్ టీవి టవర్ కాలనీ, 100 ఫీట్ల రోడ్డు, , ఇందిరా నగర్, తులసీ బార్, డెయిరీ ఫాం ప్రాంతాల్లో ఇళ్ల లోకి నీరు చేరడంతో ప్రజలు భయం దోళనకు గురవుతున్నారు. అధికా రులు ప్రజలను పునరావస కేంద్రాలకు తరలిస్తున్నారు. వరద మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### హనుమకొండ లో 229. 6 ఎంఎం వర్షపాతం నమోదు





హనుమకొండ జిల్లాలో 229. 6 ఎంఎం వర్షపాతం నమోదు అయింది. అత్యధిక వర్షపాతం భీమదేవరపల్లి లో కురిసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 5 లో లెవెల్ కాజ్ వేలలో మూడింటి పై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. నడికూడ మండలం కంఠాత్మకూర్ , ఆత్మకూర్ మండలం కటాక్షపూర్ చెరువు లో లెవెల్ కాజ్ వే, ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ నుండి జిలుగుల రోడ్డులో శివాలం వద్ద ఉన్న కాజ్ వే పై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. జిల్లాలో సుమారు 500 చెరువులు మత్తడి పోస్తున్నా యి. జిల్లాలోని ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్ట, భీమదేవ రపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట, ధర్మసాగర్ పెద్ద చెరువు ఉత్తర ప్రధాన కాలువ 9 చోట్ల దెబ్బ తిన్నాయి. భీమదేవరపల్లి మండంలో



ఒకరు, ఐనవోలు మండలంలో ఒకరు మృతి చెందారు.

### వరంగల్ జిల్లా పరిధిలో 25 సెం. మీ వర్షపాతం

వర్వతగిరి , కల్లెడ ప్రాంతాలలో 37సెం. మీ వర్షపాతం నమోదు అయిం ది. నెక్కొండ లో 33 సెం. మీ వర్షం కురిసింది. వరంగల్ జిల్లాలో 25 సెం. మీ వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. పర్వతగిరి, నెక్కొండ, వర్ధన్నపేట , రాయపర్తి మండలాల్లో అత్యధికంగా వర్షం కురిసింది. పర్వతగిరి లో కొన్ని చెరువులకు గండ్లు పడ్డాయి. విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడినాయి. విద్యుత్ అధికారులు చర్యలు తీసుకున్నారు. వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు ,ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరిప్రకాశ్ రెడ్డిలు, హనుమకొండ , వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ , మేయర్ గుండు సుధారాణి లు పర్యటించి బాధితులను పరామర్శించి , సహాయక చర్యలు పరిశీలించి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.





# పరమ పవిత్రం కార్తీక మాసం

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

### కోటగుళ్ళ లో స్వామివారికి కార్తీక మాస ప్రత్యేక పూజలు

గణపురం,రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: కార్తీక మాసం ఎంతో పరమ పవిత్రమని భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహిం





చారు. పూజా కార్యక్రమాల అనంతరం అడిషనల్ కలెక్టర్ ఆలయ ప్రాంగణం లోని నందీశ్వరుని వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కోట గుళ్ళలో కార్తీక పూజలు నిర్వహించామని ఈ సంవత్సరం కూడా స్వామివారిని దర్శించుకున్నామ న్నారు. కార్తీకమాసం పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీఓ శ్రీనివాస్ తదితర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.





# కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

### భూపాలపల్లి ఆర్డీవో రవి

### గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

గణపురం రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు శిల్ప సంపద ఎంతో అద్భుతమని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఆలయ విశిష్టతను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని కోటగుళ్ళు ఆలయం రామప్పను పోలిన విధంగా ఉందన్నారు. మరోసారి ఆలయాన్ని సందర్శిస్తానని ఈ సందర్భంగా అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు



ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులు న్నారు.





### ఇందిరమ్మఇండ్లు మంజూరైన

## లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, పల్నాటి. ప్రకాష్ రావు



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 30 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు గురువారం వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, పల్నాటి. ప్రకాష్ రావు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

### ప్రతి రైతుకు ఎకరాకు 25000 నష్టపరిహారం అందించాలి



పర్వతగిరి( అక్టోబర్ 30 )సూర్య న్యూస్: మోంథా తుఫాన్ బాధిత రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు అందించాలి ఎమ్మార్వో కు పర్వతగిరి మండల టిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా రైతు బందు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు గారు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో మోంథా తుఫాన్ ప్రభావితంతో కురిసిన భారీ వర్షాలకు పెద్ద మొత్తంలో రైతులకు భారీ పంట నష్టం జరిగింది. పత్తి, మొక్కజొన్న, వరి చేతికీ అంది వచ్చిన పంట వరదలో మునిగి నీళ్ల పాలు అవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోయారు.దీనిపై ప్రభుత్వం ఈ పంటల పై తక్షణమే వ్యవసాయ అధికారులచే సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు యూరియా దొరకక బ్లాక్ లో ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంట అంతత మాత్రమే పండిస్తుంటే. నేడు భారీ వర్షాలతో రైతు పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పంట నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి లేని పక్షం లో రైతుల పక్షాన నష్టపరిహారం చెల్లించకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా పెద్ద ధర్నా ,నిరసన,ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో: మాజీ జడ్పీటిసి లునావత్ పంతులు నాయక్ మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ మండల రైతు అధ్యక్షులు బాల్లే వెంకట్రాజు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు రంగు కుమార్, (ఫర్టిలైజార్) జంగ వీరమల్లు పోకల మధు, గొలుసుల యాకయ్య, చిరుకోండ రమేష్, పంజాల భరత్, జంగ సురేందర్, బందారపు రంజిత్, అంజి నాయక్, భద్రు, తదితరులు ముఖ్య నాయకులు,రైతులు.పాల్గొన్నారు.



# వరదలో కొట్టుకపోయిన ప్రేమ జంట

**బోళ్ల మత్తడి నిబంధనలకు విరుద్ధంగా వాగుకు అడ్డ కట్టలు**

**వాగు పై అక్రమ కట్టడాలను తొలగించాలని ప్రజల విజ్ఞప్తి**



మొదటి పేజీ తరువాయి..



మండలంలోని కొనయిచలం, అల్వార్ బండ తండా శివారు బోళ్ల మత్తడి వద్ద చోటు చేసుకుంది. వాగులో దొరికిన చెట్టును పట్టుకుని యువకుడు యువతి పగలో కొట్టుకు పోయింది రంగారెడ్డి శ్రావ్య ను స్టేషన్గన్పూర్ నుండి తన స్వగ్రామమైన దమ్మన్నపేటకు బుధవారం రాత్రి బయలుదే రారు. బోళ్ల ముత్తడి దగ్గర వరద ప్రభావం విపరీతంగా వస్తుంది. ఈ క్రమంలో యువకుడు యువతీ, దాటడానికి ప్రయత్నిస్తుండగా, వరదలో బైక్ తో సహా కొట్టుకుపోవడం జరిగింది. యువకుడు మాత్రం చెట్టుకొమ్మను పట్టుకొని ప్రాణాలను బ్రతికించుకున్నాడు. యువతి శ్రావ్య వరద కాలువలు గల్లంతు అయింది. యువకుడు రాత్రి చుట్టుపక్కల సెల్ ఫోన్ లైట్ తో ఎంత వెతికినా దొరకలేదు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా. ఉదయం పోలీసులు, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం గాలించిన యువతి ఆచూకీ ఇప్పటివరకు కనిపెట్టలేదు. బోళ్ల మత్తడి వద్ద వాగుపై అక్రమంగా కట్టిన అడ్డకట్ట వల్లనే వాగు పొంగి రోడ్డుపై నీళ్లు నిలిచి ఈ విషాదాన్ని మిగిల్చింద ని ప్రజలు చర్చించుకుంటున్నారు. వాగు ప అక్రమంగా కట్టిన అడ్డుకట్టలను తొలగించి భవిష్యత్తులో ఇలాంటి విపత్తు మరోసారి జరగకుండా చూడాలని అధికారులను ప్రజలు కోరారు. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు. అదేవిధంగా తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా పత్తి వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తుఫాన్ తో దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలని రైతులు కోరారు.





# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రెండు గంటలకొకసారి నివేదికలు అందించాలి**

**అధికారులతో టెలి కాన్ఫరెన్స్ కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ)కె.అనిల్ కుమార్ లతో కలిసి తుఫాను, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు అధికారులు ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అంశాలపై తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేసిన సందర్భంగాజిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క ఉద్యోగి క్షేత్రస్థాయిలో ప్రధాన కార్య స్థానంలోనే ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదికలు జిల్లా కేంద్రానికి పంపాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చిన ధాన్యాన్ని వర్షాల కారణంగా తడవకుండా ఉండేందుకు తగిన సంరక్షణలు తీసుకోవాలని రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో ప్రవహించే మున్నేరు, ఆకేరు,పాలేరు, తదితర నీటి వనరులు చెరువులు కుంటలు జలపాతాల వివరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వాటి యొక్క నీటి సామర్థ్యాన్ని తనిఖీ చేసి ఎలాంటి నష్ట నివారణ చర్యలు లేకుండా ఉండాలని సూచించారు. హ్యాబిటేషన్ల వారీగా ప్రత్యేక అధికారులు నియమించాలని సూచించారు.జిల్లాలో ప్రాణ, ఆస్తి, పశు సంపద నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాలు తగ్గేవరకు పశువులను బయటకు మేతకు తీసుకువెళ్లకూడదని, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయాలని, పాత భవనాలను గుర్తించి అవసరమైతే ఇతర ప్రదేశాలకు తరలించాలని, పత్తి, వరి తదితర పంటలను తడవకుండా జాగ్రత్తగా ఉండే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, విభాగం రోడ్లు భవనాలు, తదితర శాఖలు సమన్వయంతో కలిసి సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు.వర్షాలు తగ్గుముఖం పట్టిన అనంతరం పై నుండి వచ్చే వరదల కారణంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని రెవెన్యూ డివిజనల్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు.జిల్లాలో తుఫాను భారీ వర్షాలు, వరదల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 కు ఇప్పటివరకు వివిధ సమస్యలు పరిష్కారం నిమిత్తం 7, ఫోన్ కాల్స్ వచ్చాయని వాటి పరిష్కారం నిమిత్తం వెంటనే సంబంధిత విభాగాల సిబ్బందికి పంపి సమస్యను పరిష్కారం చేశామని అన్నారు.వరదల కారణంగా ఇప్పటివరకు నష్టపోయిన పంట ఆస్తి ప్రాణ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేసి నివేదికలు తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరం ఉన్నచోట ఎన్.డి ఆర్.ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బలగాల సేవలను వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, క్షేత్రస్థాయిలలో విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

**ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు**

**క్రమం తప్పక పాఠశాలలు తనిఖీ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 30 మేజర్ న్యూస్: విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యా విధానాల్లో నాణ్యత పెంపుకు విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం కలెక్టర్ చాంబర్ లో మధ్యాహ్న భోజనం, ఆధార్ నమోదు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ గుర్తింపు హాజరు, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, ఆహార నాణ్యత తనిఖీలు, పిఎం శ్రీ పనుల పురోగతి, భవిత తదిరత కార్యక్రమాలపై విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, హాజరు, మధ్యాహ్న భోజన పథక అమలు, డిజిటల్ విద్య, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పక పాఠశాలలు తనిఖీ చేయాలని అట్టి అంశాలపై నివేదికలు పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. యూ డైస్ నివేదిక ప్రకారం 26 బాలురు, 13 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, అలాగే 24 బాలురు,14 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉపయోగకరంగా లేవని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఈ పాఠశాలలకు ప్రతిపాదనలు ఇవ్వాలని గత సమావేశంలో చెప్పానని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాలనిఈడబ్ల్యూఐ డిఓసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును రోజు వారీగా పర్యవేక్షించాలన్నారు.ప్రాథమిక స్థాయి నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేలా టీచర్లు ప్రత్యేక పాఠశాల కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా మారేలా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెంపొందించాలని ఆయన సూచించారు. పాఠశాలలు నిర్వహణ ఖర్చులకు ధృవీకరణ నివేదికలు నివ్వాలని ఆదేశించారు. తన పర్యటనలో కంప్యూటర్స్ పరిశీలిస్తున్నానని చాలా చోట్ల పనిచేయడం లేదని మరమ్మతులు నిర్వహించి విద్యార్థులకు ఉపయోగంలోకి తేవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఈడబ్ల్యూ ఐడిసి ఏఈ జీవన్, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరద ముంపు లో చిక్కుకున్న ప్రజలకు

# ఆహారం అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

వరంగల్ , అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: వరద ముంపు లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ ఎన్ నగర్ లో ఎస్ డి



ఆర్ ఎఫ్ బృందాలు బోటు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని, బి ఆర్ నగర్ లో ప్రజలకు ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. నగర పరిధి లోని 40 వ డివిజన్ లోని బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి బాధితులను పరామర్శించి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద నీరు పూర్తి స్థాయి లో తగ్గేవరకు పునరావాస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, ఎన్టీఆర్ నగర్ సంతోష్ మాత కాలనీ ప్రాంతాల్లో వరద ఉధృతి కొనసాగుతున్నందున 12 మోరీ ప్రాంతం నుండి డ్రోన్ ద్వారా ఆహారాన్ని అందజేయడం జరిగిందని, వరద ప్రవాహం తగ్గిన అనంతరం బాధితులను ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఎస్ ఆర్ నగర్ లో మృతి చెందిన వృద్ధుని కుటుంబ సభ్యులను కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పరామర్శించారు. హన్మకొండ సెషన్స్ జడ్జి నిర్మలా గీతాంబా తో కలసి బాధితుల కోసం తయారు చేసిన ఆహార పొట్లాలను జడ్జి, సిపి, కలెక్టర్ లు సంయుక్తం గా అందజేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పల్లం పద్మ, తూర్పాటి సులోచన సారయ్య, గాంధే కల్పన నవీన్, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.











## పాలేరు వాగు పరవళ్ళు

### మొంథా తుఫాన్ తాకిడికి, నిండుకుండలా ప్రవహిస్తున్న పాలేరు వాగు

తొర్రూరు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు డివిజన్ దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామ శివారులో ఉన్న పాలేరు వాగు పరవళ్ళు తొక్కుతుంది. బుధవారం కురిసిన భారీ వర్షానికి నీటి ఉధృతి పెరగడంతో చుట్టుపక్కల ఉన్న రైతు పంట పొలాలను కూడా నీట ముంచేస్తూ ప్రవహించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే ఉధృతి కొనసాగితే పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర నష్టపోవాల్సి న పరిస్థితి ఉంటదని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా చెరువులన్నీ నిండుకుండ లాగా నిండి ఉండడంతో, మొూథా తుఫాన్ ప్రభావములంగా, చెరువులకు కూడా భారీ వరద నీరు చేరడంతో వాగులు వంకలు నీటితో పొంగిపొర్లుతున్నాయి. ఇదే తీవ్రత కొనసాగితే అటు పంట పొలాలకు ఇటు జనజీవన స్రవంతికి విఘాతం కలిగే ప్రమాదం ఉంటదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు ఈ వాగును ఎప్పటికప్పుడు పరిశీలించాలని వరద ఉధృతిని గుర్తించి రైతులకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు, పాలేరు వాగు వైపు వెళ్లకుండా తగు సూచనలు చేస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా గ్రామీణ రైతులు పంట పొలాలకు వెళ్లే రైతులకు పలు సూచనలు చేస్తూ పాలేరు వాగు వైపు వెళ్లకుండా ఉండేవిధంగా. స్థానిక మండల అధికారులు ఆయా గ్రామాల్లో ఉన్న జిపిఓలతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు

### భీమదేవరపల్లి మండలం లో అత్యధిక వర్షపాతం

### నగరంలో 15 కాలనీల్లో తీవ్ర వరద ప్రభావం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి

హనుమకొండ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ గురువారం 8.30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎం ఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. హనుమకొండ పట్టణంలో 15 కాలనీలు గోకుల్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పోచమ్మ కుంట, హనుమకొండ చౌరస్తా, ఎన్జీవోస్ కాలనీ రోడ్, భగత్ సింగ్ కాలనీ, పోస్టల్ కాలనీ, జవహర్ కాలనీ, భీమారం మెయిన్ రోడ్, కాపు వాడ, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, తిరుమల్ నగర్ లు వరద నీటి ముంపునకు గురైనట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 5 లో లెవెల్ కాజ్ వే లలో మూడింటి పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. ఇందులో నడికూడ మండలం కంఠాత్మకూర్, ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ చెరువు లో లెవెల్ కాజ్ వే, ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ నుండి జిలుగుల రోడ్డులో శివాలయం వద్ద ఉన్న కాజ్ వే పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. జిల్లాలో 920 చెరువులకు గాను 500 చెరువులు మత్తడి పోస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్ట, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట, ధర్మసాగర్ పెద్ద చెరువు ఉత్తర ప్రధాన కాలువ 9 చోట్ల దెబ్బతిన్నట్లు వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పరిధిలోని చెన్నబోయిన కుంట కు అప్రాన్ వేరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఐనవోలు మండలం కొండపర్తి లో ఒకరు, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఒకరు మరణించారని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో రెండు గేదెలు, మూడు ఆవులు, వేలేరు మండలంలో ఎద్దు, ధర్మసాగర్ మండలంలో రెండు గేదెలు, ఆరు ఆవులు మృతి చెందాయని తెలిపారు. అలాగే జిల్లాలో 10 ఇండ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముంపు ప్రభావం ఉన్న కాలనీల నుండి 896 మంది ని ఖాళీ చేయించి 12 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇందులో కాజీపేట ప్రగతి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన 156మంది విద్యార్థులను మడికొండలోని రెసిడెన్షియల్ బాలికలు, బాలుర పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు . గుండ్ల సింగారంలో సాయిబాబా ఫంక్షన్ హాల్లో వందమంది, వనమాల కనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐదుగురికి, ప్రగతి నగర్ లోని ఐడియల్ స్కూల్ లో 60 మంది , బంధం చెరువు దగ్గర ఉన్న భవిష్య నిధి కార్యాలయంలో 60 మంది, సి ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కు చెందిన 470 మంది విద్యార్థినిలను హసన్పర్తి లోని రెండు కేంద్రాలు, మడికొండలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలకు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుమల కాలనీకి చెందిన 17 మంది, టీఎన్జీవోస్ కాలనీకి చెందిన 18 మంది, కాపు వాడ కు సంబంధించిన పదిమందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పా



రు. జిల్లాలో ఆర్ అండ్ బి పరిధిలోని 12రోడ్లు, పంచాయతీరాజ్ కు సంబంధించి 21 రోడ్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. జిల్లాలో వరి పంట 33348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 620 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరద సహాయక చర్యల్లో డీఆర్ఎఫ్ 27 మంది సభ్యులు, ఆరు బోట్లు, ఎస్డిఆర్ఎఫ్ 30 మంది సభ్యులు, ఒక బోటు, ములుగు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ 69మంది సభ్యులు, రెండు బోట్లు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు తొమ్మిది వేల మందికి ఆహార ప్యాకెట్లు, తాగునీటి సరఫరా బోట్లు, డ్రోన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలలో పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరించారు.

# రైతులకు కన్నీటిని మిగిల్చిన మొంథా తుపాన్



గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్(సూర్య): పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షానికి గీసుగొండ మండలంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ముఖ్యంగా ఉద్యాన పంటలు భారీగా దెబ్బతిన్నాయి.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి,కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు ఒక్కరోజులో ధ్వంసమవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొంథా తుఫాను ప్రభావంతో పలు గ్రామాల్లో పంటలు ధ్వంసమయ్యాయి. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో రైతు వాంకుడోత్ రవీందర్ రెండు ఎకరాలలో అరటి తోట సాగు చేశారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ చేతికి అందే సమయంలోనే రెండేకరాల అరటి తోట అకాల వర్షానికి నేలకొరిగి ధ్వంసం అయిందని,రెండు లక్షల వరకు పెట్టుబడి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదు లక్షల వరకు పంట నష్టం జరిగినట్లు తెలిపారు.ప్రభుత్వం పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని కోరారు.

### రైతులను ఆదుకోవాలి

### బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు - కొంగర రవికుమార్

తుఫాన్ ప్రభావంతో గీసుగొండ మండలంలోని పలు గ్రామాల్లో పత్తి,వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని,చాలామంది రైతులు భారీగా

**కోత దశలోని పంటలు వర్షార్పణం**

**విశ్వనాథపురంలో నేలకొరిగిన రెండు ఎకరాల అరటితోట**

**పలు గ్రామాల్లో దెబ్బతిన్న పత్తి,మొక్కజొన్న పంటలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విన్నపం**



నష్టపోయారని బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ తెలిపారు.రైతులు ఏడాది పొడవునా శ్రమించి పండించిన పంటలు ఒక్క రాత్రిలో నేలమట్టం కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేయించి ప్రతి రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విత్తనాలు,ఎరువుల కొరతలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా అప్పులు తెచ్చి పంటలు పండించిన రైతులను కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు ముఖ్యమంత్రి రాజకీయ ప్రదర్శనల్లో కాకుండా రాష్ట్ర ప్రజల కోసం పనిచేయాలని రవికుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదారి, రైతులు గాలి అనిల్,గాలి విజయ్, సారిబాబు, కొంగర



జంపయ్య, అల్లం సాయిలు, అల్లం రవి, అల్లం అశోక్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## తీరని నష్టం...

### పంట చేతికి వచ్చే దశలో తుఫాన్ దెబ్బ



మల్హర్, అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :మొంథా తుఫాన్ ఈదురు గాలుల ప్రభావంతో మల్హర్ రావు మండలంలో బుధవారం నుండి కురుస్తున్న భారీ వర్షానికి తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల, వల్లెంకుంట, రుద్రారం తదితర గ్రామాల్లో వరి పంటలు నేలకొరిగాయి. పంట కోతకు వచ్చిన సమయంలో మోంథా తుపానుతో వరి పంట నేలకొరిగి నీట మునిగిపోవడంతో రైతన్నలకు తీరని నష్టం వాటిల్లింది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంట కల్లెదుటే ప్రకృతి ప్రకోపానికి గురి కావడం పట్ల రైతలు కన్నీరు పెడుతున్నారు. వరి పంట సాగు చేసిన ప్రతిసారి వర్షాల వల్లనే నష్టపోతున్నామని మాకు ప్రకృతి రూపంలో భారీగా పంట నష్టం వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చే ముందు పంట నష్టపోయిన వరి, పత్తి. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు

### భారీ వర్షాల మూలంగా అధికారులు

## అప్రమత్తంగా ఉండాలి

### పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుఫాన్ మూలంగా తొర్రూర్ నుండి అమ్మాపురం వెళ్లే మెయిన్ రహదారి వరద తాకిడికి, ముంపుకు గురైంది రోడ్డుపై నుండి వరద నీరు ప్రవహిస్తుండగా ఆయా గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి మండలంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావం మూలంగా ఆయా గ్రామాల రాకపోకలు అంతరాయం కలగడం దురదృష్టం కరమన్నారు. మండలంలోని అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని, పాత గోడల ఇళ్లల్లో నివసించోద్దని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని ఆమె పలు సూచనలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న జిపిఓలను ఎప్పటికప్పుడు గ్రామాల యొక్క పరిస్థితులను అడిగి తెలుసుకుని ప్రత్యామ్నా



య చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తహశీల్దార్ గడీల శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ ఐ ఎండి నజీముద్దీన్ మండల రెవెన్యూ సిబ్బంది దూకుంట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముద్దం విక్రం రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, పెదగాని కళావతి సోమయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నేడు వరంగల్ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించనున్న సీఎం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుల, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుండి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి లు, ఎన్ డి ఆర్ ఎఫ్ టి మరియు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం వరంగల్,హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటు లో ఉండాలన్నారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని,రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్

**క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి**

**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**

**మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు**

**24×7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**సీఎం రేవంత్ రెడ్డి**

**మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

చేయాలన్నారు.అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలన్నారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని, అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని, ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదన్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ , జిల్లా యంత్రాంగ అహర్నిశలు ప్రజల వెంటే ఉంటూ ఏర్పాటు చేస్తున్నారని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుట మరిన్ని పడవలు కావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షపాతం వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావసం కల్పించుటకు 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు 1100 మందికి షెల్టర్ కల్పిస్తూ మౌలిక వసతులు కల్పించామని అన్నారు. డి ఆర్ ఎఫ్., ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అందుబాటులో ఉంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయుటలో జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.వీసీ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. వర్ష ప్రభావం వల్ల కలిగిన నష్టాలను వివిధ శాఖల అధికారులు క్షుణ్ణం గా క్షేత్ర స్థాయి లో పరిశీలనలు జరిపినివేదికలను సమర్పించాలన్నారు. అత్యవసర సహాయార్థం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3424. జి డబ్ల్యూ ఎం సి 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్స్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంది

**అధైర్య పడవద్దు**

**రాష్ట్ర దేవాదాయ అటవీ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరద ముంపు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పర్యటించిన మంత్రి**

**డ్రోన్ ద్వారా ఆహార పంపిణీ పరిశీలన**

**జిల్లాలో నాలుగు మండలాల్లో**

**అత్యధిక వర్షపాతం నమోదైందన్న కలెక్టర్**

వరంగల్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని అధైర్య పడవద్దని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తుఫాను ప్రభావం తో కురిసిన భారీ వర్షానికి జల మయమైన ఎన్ఎన్ నగర్, బిఆర్ నగర్ ప్రాంతాల్లో మంత్రి ఎంపీ డా.కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తో కలిసి వరద ప్రాంతాలను సందర్శించి, బాధితులకు ధైర్యం కలిగించారు. ఈ సందర్భం గా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తుఫాను వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయని, వృద్ధులు ఆపరేషన్ మొదటి అంతస్తులో సుమారు 400 మంది వరకు ఉన్నారని, ఎస్ డి ఆర్ ఎఫ్, డి ఆర్ ఎఫ్ ల ద్వారా సహాయక చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత 5 సంవత్సరాల నుండి ముంపు పరిస్థితి తలెత్తుతున్నదని, నగర పరిధి లో లోతట్టు ప్రాంతాలు ఉండడం, కొన్ని ప్రాంతాలు కబ్జాకు గురి అవ్వడం, సరైన వెడల్పుతో నాలాలు ఉండకపోవడం ఇందుకు కారణమని తెలిపారు. ఇకముందు ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాల వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, వారి ఆదేశం మేరకు ముందుకు వెళతామని మంత్రి తెలిపారు. వరద ప్రభావం దృష్ట్యా గత రాత్రి నుండి జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి మన వద్ద అందుబాటు లో ఉన్న డి ఆర్ ఎఫ్ బృందాలకు తోడు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను కూడా పిలిపించడం జరిగిందని ఆయా డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు కూడా రాత్రి నుండి వారి డివిజన్ లలో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కాలనీ లలోని వరద ప్రాంతాల్లో చిక్కున్న వారిని పడవల సహాయం తో సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆవాసం అందిస్తున్నామని అన్నారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. వరద వల్ల నిరాశ్రయులైన వారికి తాత్కాలికం గా వరంగల్ ప్రాంతం లో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 700 మందిని తరలించినట్లు, వరద నీటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేని వారికి డ్రోన్ ల ద్వారా ఆహారం అందింస్తున్నట్లు తెలిపారు. ప్రతి సారి వరద ప్రభావానికి గురయ్యే ప్రాంతాల వాసులకు ఇందిరమ్మ ఇళ్లను అందించి ఆ ప్రాంతాలను ఖాళీ చేయించేలా చూస్తామని, ప్రస్తుత పరిస్థితి నేపథ్యం లో రెండు రోజులు సెలవులు ప్రకటించామని, ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని



తెలిపారు. ముఖ్యమంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఉందని వరంగల్ లో వరద పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని తెలిపారు. పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు పౌష్టికాహారం, మంచినీటితో పాటు దుప్పట్లను కూడా అందజేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధి లో సగటున 25 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని పర్వతగిరి కల్లెడ ప్రాంతాలలో 37 సెం.మీ వర్షపాతం నమోదైందని , నెక్కొండలో 33 సెం.మీ వర్షం కురిసిందని ,పర్వతగిరి, నెక్కొండ,వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అత్యధికం గా వర్షం కురిసిందని తెలిపారు. పర్వతగిరి లో కొన్ని చెరువుకు లకు గండ్లు పడ్డాయని విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడ్డాయని, ఎన్ పి డి సి ఎల్ నుండి సిఎండి పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాయపర్తి మండలం లో కట్ట తెగడం వల్ల సుమారు 50 ఇండ్లు ప్రభావితం అయ్యాయని, పంట పొలాల్లోకి నీరు చేరడం జరిగిందని అన్నారు. వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. వర్షం నిలిచిపోయినప్పటికి నగరం లో కొన్ని కాలనీ లు ఇంకా నీటి లోనే ఉన్నాయని ముంపు ను అరికట్టగలిగితే రాబోయే 12 నుండి 16 గం.లలో నీరు పూర్తి గా వెళ్ళిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ ఆర్ నగర్ లో వృద్ధుడు ఒంటరి గా నివసిస్తున్న వృద్ధుడు వృద్ధాప్య కారణం తో మృతి చెందినట్లు తెలిసిందని, సమగ్ర సమాచారం అందాల్సి ఉందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్ పల్లం పద్మ రవి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సంబంధిత శాఖల అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

### తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్

హనుమకొండ, అక్టోబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువు తో పాటు ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, 100 ఫీట్ల రోడ్డు, సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. అక్కడనుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర





ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి ఆ కుటుంబాన్ని తరలించారు. సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డిఆర్ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్పర్తి లోని డిగ్రీ కళాశాలకు, సుబ్బయ్య పల్లి లోని కళాశాలకు, మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు, సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల



కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, సూపరింటెండెంట్ జగత్ సింగ్, కిరణ్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్: వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ 8520991823 నెంబరు ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. కార్యక్రమం లో సివిల్ సప్లై, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా వరంగల్ న్యాయ సేవా సంస్థ

వరంగల్ లీగల్ :అక్టోబర్ 30: మేజర్ న్యూస్ (సూర్య)నిరాశ్రయులైన వరద బాధితులకు జిల్లా న్యాయ సేవా సంస్థ అండగా ఉంటుందని వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి వి బి. నిర్మల గీతాంబ అన్నారు. గురువారం మొంథా తుఫాను ప్రభావంతో అకాల వర్షాల



కారణంగా నిరాశ్రయులుగా ఉన్న వారికి వరంగల్ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా కరీమాబాద్, ఉర్సుగుట్ట ప్రభుత్వ పాఠశాల, బీట్ బజార్ ప్రాంతంలో ఉన్న నిరాశ్రయులకు పాలు, 800 పులిహోర ప్యాకెట్లను, 1000 మంచినీటి ప్యాకెట్లను అందించారు. వరదలలో చిక్కుకున్న వారికి కల్పించే సౌకర్యాలను, తీసుకుంటున్న చర్యలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను అడిగి తెలుసుకున్నారు. ముంపునకు గురైన ప్రాంతాలను గుర్తించి, అందరికీ సహాయ సహకారాలు అందించాల్సిందిగా, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద బాధితులు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్,



కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ మనీషా శివకుమార్

గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ తెలిపారు.వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ ధర్మారం,కీర్తినగర్ గరీబ్ నగర్ లలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం స్థానిక 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకర





మనీషా శివకుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా తుఫాను వల్ల వచ్చిన అకాల వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో గాని, చెరువుల వద్దకు గాని వెళ్ళవద్దని సూచించారు.అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాలకు సహాయ చర్యలను అందించాలని,వరదల వల్ల ఇబ్బంది పడ్డ ప్రజలను తగిన చర్యలు తీసుకొని పునరావాస కేంద్రాలకు పంపించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,శానిటేషన్ జవాన్లు,అర్బన్ మలేరియా సిబ్బంది,స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు నిండా ముంచిన తుఫాన్

### రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

### బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు అయిత రవికుమార్



వర్ధన్నపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి నష్టపరిహారం అందించాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు అయిత రవి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం విలేకరులతో మాట్లాడుతూ మెంతా తుఫాన్ తో కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాలలో పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోత సమయంలో అకాల వర్షాల తో భారీ నష్టం వాటిల్లిందని రైతులు జూ దిగులతో ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వమే రైతులకు పంటల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నట్లు తెలిపారు. రైతులు కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రభుత్వం మనోధైర్యం కల్పించాలని అన్నారు. వరి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేలు అధికారుల చేత పంట నష్టం సర్వే చేయించి నివేదికలు తప్పించుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే రైతులకు ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేయాలని కోరారు.



# అన్నదాతకు 'మొంథా' దెబ్బ!

### రైతన్నల ఆవేదన

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 30 సూర్య మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ తెలంగాణపై పిడుగులా వచ్చి పడింది. ఏపీ నుంచి దిశ మార్చుకుని రాష్ట్రంలోని అన్నదాతల ఆశలను తలకిందులు చేస్తోంది. కుండపోత వానలకు వేలాది ఎకరాల్లో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన వరి నేలవాలగా, పత్తి పూర్తిగా దెబ్బతింది. మిరప తోటలు నీటమునిగాయి. పలుచోట్ల ఆరబోసిన మక్కలు తడిచిపోయాయి. పెట్టుబడి మొత్తం నీటిపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

# రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### పత్తి,వరి,మొక్కజొన్న రైతులు తగు సూచనలు పాటించాలి

### గీసుగొండ మండల వ్యవసాయ అధికారి - హరి ప్రసాద్ బాబు

గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మొంథా తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి హరి ప్రసాద్ బాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి పంటకు నష్టం జరగకుండా చూసుకోవాలని, పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.వర్షపు నీరు ఎప్పటికప్పుడు బయటకు పంపేలా కాలువలు చేయాలని,నీరు నిల్వ ఉంటే వేర్లకు ఆక్సిజన్ అందక కుళ్లిపోతాయన్నారు.పడిపోయిన మొక్కలను పైకి లేపి కట్టాలని సూచించారు.తేమతో వచ్చే ఫంగల్ తెగుళ్ల నివారణకు ఎకరాకు 200 మి.లీ. హెక్సాకోనాజోల్ లేదా ప్రోపికోనాజోల్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.వర్షం తర్వాత కాయలు తడవడం వల్ల గింజ మొలకెత్తే ప్రమాదం ఉందని,వర్షం ఆగిన వెంటనే ఎండిన తర్వాత 1% యూరియా ద్రావణం (10 గ్రాములు యూరియా,లీటరు నీటికి) పిచికారీ చేయాలన్నారు.తుఫాన్ తర్వాత పచ్చదోమ,తెల్ల తెగులు చురుకుగా మారతాయని అన్నారు.అవసరమైతే ఇమిడాక్లోప్రిడ్ 1 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు .వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ,కోత దశలలో ఉన్నందున వీలైనంత వరకు పొలం నుండి వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బట్టి బయటకు పంపాలని,వర్షం తగిన తర్వాత ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటె మానిపండు తెగులు రావచ్చునేను. దీని వ్యాప్తి నివారణకు ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనాజోల్ పిచికారీ చేయాలని తెలిపారు.అవకాశాన్ని బట్టి పడిపోయిన చేలు పైకి లేపి కట్టుకోవాలని,గింజ గట్టిపడే దశలో ఉన్న పంట అధిక వర్షాలకు గురైతే గింజలోని ద్రావస్థ తొలిగి నిలబడి ఉన్న మరియు పడిపోయిన చేలలో మొలక వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.కంకిలో మొలకలు కనపడితే, నీరు బయటకు తీసివేసిన తర్వాత,5% ఉప్పు ద్రావణం (50 గ్రాములు కల్లు ఉప్పు / లీటరు నీటికి)కలిపి పిచికారీ చేయాలని,ఇది మొలకెత్తడాన్ని మరియు రంగు మారడాన్ని తగ్గిస్తుందన్నారు.ఇప్పటికే కోతకోసిన కుప్పలు కల్లాల మీద ఉన్నప్పుడు పరదాలు కప్పుకొని రక్షించుకోవాలన్నారు.ధాన్యం రెండు మూడు రోజులు ఎండబెట్టడానికి వీలుకాకపోతే కుప్పలలో గింజ మొలకెత్త కుండా మరియు రంగు మారకుండా ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు 20 కిలోల పొడి ఊక కలపాలని సూచించారు.

### జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా

# రన్ ఫర్ యూనిటీ

### ప్రజలందరూ హాజరుకావాలని ఎస్ఐ కమలాకర్ పిలుపు



గోవిందరావుపేట, అక్టోబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య): జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 సందర్భంగా భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని పసరా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అచ్చ కమలాకర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం అని అన్నారు. యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సై కమలాకర్ కోరారు. గురువారం ఎస్ఐ కమలాకర్ విలేకరులతో మాట్లాడుతూ సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏకతా బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి సాధిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహకారం అందించాలి అన్నారు. శుక్రవారం ఉదయం 6:30 గంటలకు పస్ర నుండి గోవిందరావుపేట వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వివిధ సామాజిక సంస్థల సభ్యులు పాల్గొనాలని కోరారు

## చాగల్లులో కరెంట్ షాక్ తో మహిళ మృతి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):కరెంట్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లులో గురువారం ఉదయం చోటు చేసుకుంది.పోలీసులు,బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చాగల్లు గ్రామానికి చెందిన బూర్ల రజిత (38)అనే మహిళ గురువారం ఉదయం తన ఇంటి ఆవరణలో జే వైర్ పై బట్టలు ఆరవేయడానికి వెళ్లగా కరెంటు షాక్ తగిలి పడిపోయింది.బంధువులు వెంటనే ఆమెను 108 వాహనంలో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ డ్యూటీలో ఉన్నటువంటి డాక్టర్ పరీక్షించి రజిత చనిపోయిందని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. మృతురాలి భర్త బూర్ల సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రుకితరలించడం జరిగిందని సీఐ వేణు తెలిపారు .బుధవారం రాత్రికురిసిన భారీ వర్షం వల్ల సర్వీసు వైరు తెగి జే వైరు పై పడడం వల్ల మృతురాలు బట్టలు ఆరవేసే క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని సీఐ తెలియజేశారు. మృతురాలికి కూతురు,కుమారుడు ఉన్నారు.రజిత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వరద నీటిలో కొట్టుకుపోయి యువకుడు మృతి



గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుపాన్ కు యువకుడు బలి అయ్యాడు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరదలో కొట్టుకుపోయి యువకుడు మృతిచెందాడు.ఈ ఘటన వరంగల్ శివనగర్ వద్ద జరిగింది. వివరాల్లోకెళ్తే.. గీసుగొండ మండలం గట్టుకింది పల్లె గ్రామానికి చెందిన పులి అనిల్ బుధవారం తన బావ మృతి చెందగా దహన సంస్కారాలకు హాజరై తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో శాఖరాశి కుంట వద్ద వరద ఉధృతికి కొట్టుకుపోయాడు.గురువారం శివనగర్ నేతాజీ స్కూల్ వద్ద మృతదేహమై కనిపించాడు.మృతుడికి భార్య,3 సంవత్సరాల కూతురు ఉంది.అనిల్ మృతితో గట్టుకింది పల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## రైతులకు నష్టపరిహారం అందించాలి




పర్వతగిరి ( అక్టోబర్ 30) సూర్య న్యూస్ : బీజేపీ మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్ అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు వరి, పంటకు 30వేల, అరటి తోటకు 50వేల రూపాయలు, పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు, కూరగాయల పంటలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్వతగిరి లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం లొ బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.2

## వధూవరులను ఆశీర్వదించిన పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హార్,అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అడువాలపల్లి గ్రామానికి చెందిన ఆడువాల సమ్మయ్య- సుశీల దంపతుల కూతురు వివాహం గురువారం జరిగింది. ఈ వివాహానికి ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. వారి వివాహ జీవితం బాగుండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ముత్తారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, బండారి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల వెంకటస్వామి,మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ అడువాల మహేష్, అడువాల కోటేష్,జక్కుల రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అకాల వర్షానికి రెండు దుడ్డెలు మృతి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గుండె యాదయ్య వ్యవసాయ క్షేత్రం వద్ద రెండు దుడ్డెలుమృతి చెందాయి. అకాల వర్షం కురిసి దాదాపు 10,000 వేల విలువగల దుడ్డెలు మృతి చెందాయని గురువారం బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**చేతికి వచ్చిన పంట చేజారి పాయె**

**అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**రైతులకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి**

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బీరు మహేందర్ మాదిగ**



వర్ధన్నపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:మోంత తుఫాన్ తో అకాల వర్షాలు కురిసి భారీగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బీరు మహేందర్ మాదిగ డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో అకాల వర్షంతో సుమారు 1200 ఎకరాల వరి, పత్తి పంట నష్టపోయిన రైతులను గురువారం ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బిరు మహేందర్ మాదిగ



మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆవేదనతో ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పత్తి మొక్కజొన్న వరి ఇతర పంటలు తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. తుఫాను ప్రభావం తెలంగాణ రాష్ట్రాన్ని తాకడంతో గత రెండు రోజులుగా ఎడవితెరిపి లేకుండా కూర్చున్న భారీ వర్షాలకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతుల కల్లాలలో, ఐకెపి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులకు కంటనీరే మిగిలిందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయించాలన్నారు.పంట నష్టం జరిగిన రైతులందరికీ నష్టపరిహారం అందించే దిశగా ప్రభుత్వం కృషి తీసుకోవాలని కోరారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**బిఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**

టేకుమట్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా మూంత్ తుఫాన్ అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని కుందనపల్లి గ్రామంలో నీట మునిగిన వరి పొలాలను వాగు ఉధృతిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన మూడు నెలల నుండి వరుసగా వర్షాలు కురుస్తూ రైతాంగాన్ని అయోమయంలో ముంచేస్తుందని, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన వరి పత్తి వర్షంలో తడిసి మొలికెత్తినాయని, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంటల సర్వే చేయించి, పంట నష్టపరిహారం అందించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ సంబంధిత అధికారులను కోరారు. మాడుగుల ప్రకాష్, అరకొండ సదానందం, మాడుగుల రవి, నడిగుట్ట రమేష్ అణువుల రాజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

**విరాళాలు అందజేసిన నాచారం గ్రామస్తులు**

మల్హార్,అక్టోబర్30 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని నాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ యాకూబ్ పాషా కుమార్తె షేక్ అస్మా తపస్సు కి ఎంబిబిఎస్ సీటు వచ్చిన సందర్భంగా చదువు ఖర్చు కోసం గ్రామస్తులంత కలిసి రూ 22 వేల రూపాయలు జమ చేసి ఆ చెక్కును మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి,మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మంథని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, నాచారం మాజీ సర్పంచ్ కాసాని రామయ్య, శ్రీశైలం,కుమ్మరి సది, తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించాలి

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని చట్టబద్ధం చేసి అమలు చేయాలి**



దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలను, పత్తి పంటలను మండల కార్యదర్శి పయ్యముల బిక్షపతి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిశీలించి అధికారులతో విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట చేతికి వచ్చే సమయాన అకాల వర్షాలు, మొంథా తుఫాన్ వలన తీవ్ర నష్టం జరిగింది. వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు పెద్ద ఎత్తున నేలకూలిపోయాయి. ఈ పరిస్థితిలో ప్రభుత్వం రైతులను ఆదుకోవడం అత్యవసరం అన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తిని తేమ శాతం పేరుతో తిరస్కరించకుండా, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రూపాయలు 10,075 అదనపు మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వరికీ 500 బోనస్, పత్తికి 475 బోనస్ వెంటనే చెల్లించాలనీ అన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి, వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేసి వరికి ఎకరాకు 40,000, పత్తికి ఎకరాకు 60,000 నష్టపరిహారం చెల్లించాలనీ అన్నారు. రైతును రాజు చేస్తున్నామని చెప్పడం సులభం, కానీ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతును కాపాడడం నిజమైన ప్రభుత్వ ధర్మం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే నిధులు కేటాయించి నష్టపరిహారం అందించకపోతే, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బండి బిక్షపతి సిద్దయ్య చారి బండి సోమలక్ష్మి గోవిందమ్మ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్రా యాకంతం గౌడ్ కు జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరపున సన్మానం



కేసముద్రం,అక్టోబర్ 30: మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కేసముద్రంలోని వివేకవర్ధిని విద్యా సంస్థల అధిపతి చిర్ర యాకాంతం గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించింది. చిర్ర యాకాంతం గౌడ్ ఇటీవల మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అధ్యక్షుడి గా ఎన్నికైనందుకు ఆయనను మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియ న్ సత్కరించింది. యూని యన్ అధ్యక్షుడు గండు మురళి మాట్లాడుతూ ఎల్లవేళల మాకు మా యూనియన్ కు మా ఉపాధ్యాయులకు అండగా ఉండాలని వారి సమస్యల ను మీ సమస్యలుగా భావించి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియ న్ ప్రధాన కార్యదర్శి చేపూరి రవి, ఉపాధ్యక్షులు సొల్లేటి వెంకన్న,బోధు ప్రవీణ్, కోశాధికారి మాశెట్టి రాంబాబు,ఫిజికల్ ఎడ్యు కేషన్ ఉపాధ్యాయులు వినోద్,రఘు పాల్గొన్నారు.

## నేల వాలిన వరిపంట క్షేత్రాల సందర్శన



కేసముద్రం,అక్టోబర్ 30: మొంథా తుఫాన్ కారణంగా అధిక వర్షాలతో చెరువు మతళ్ళు పొంగి అడ్డం పడిన వరి పంట క్షేత్రాలను కేసముద్రం, ధన్నసరి తో పాటు మండలంలోని ఇతర గ్రామాలలో గురువారం కేసముద్రం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి పంట క్షేత్రాలను సందర్శించి, రైతులకు పలు మేలైన యాజమాన్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ.. కోతకు వచ్చిన వరి పంట ఎక్కడైనా నేలకొరిగిన, నీళ్లలో అడ్డం పడి ఉన్న, రైతులు ఐదు ఆరు వరి దుబ్బులకు కలిపి పైకి లేపి, వరి కోనలకు జుట్లను కట్టినట్లయితే, వరి పంటను కాపాడుకోవచ్చు అని, గింజలు మొలక రాకుండా ఉంటుందని, అదేవిధంగా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పై పాటుగా పిచికారి చేసినట్లయితే కోతకు వచ్చి అడ్డం పడిన వరి పంటలో మొలక రాకుండా, గింజ రంగు మారకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా తుఫాను నుంచి వరి, పత్తి మొక్కజొన్న,మిరప పంటలను కాపాడుకునే విషయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న రైతులకు పలు మేలైన యాజమాన్య సలహాలు,సూచనలు అందజేశారు.

## ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు





లింగాలఘణపూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండల కేంద్రంలోనీ నెల్లుట్ల లోని తాజ్ సైలాని కాటన్ ఇండస్ట్రీస్,నందు ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రము ను జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు గారితో కలిసి ప్రారంభించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివకుమార్,ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, సిసిఐ అధికారి నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలం మోహన్,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పైనుండి పారుతున్న వరద

- లబోదిబో మంటున్న అన్నదాతలు
- ప్రభుత్వం ఆదుకోవాలని అంటున్న రైతన్నలు
- కామారంలో చలివాగు ఉధృతి భయానకం





ఆత్మకూరు అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కామారంలో మ్నెంథా తుఫాన్ వర్షానికి వరి పంటలు చేతికి అందే టైంలో వాన పడి నష్టం వాటిల్లింది. కామారంలోని వరి రైతులు లబోదిబో మంటూ ఏడుస్తున్నారు .ప్రభుత్వం ఆదుకోవాలని అంటున్న రైతులు .చేతికి వచ్చిన రెండు మూడు రోజుల్లో అయితే చేతికి వచ్చేదని.ఏడుస్తున్న అన్నదాతలు .ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న అన్నదాతలు .గతంలో ఐదు ఆరు సంవత్సరాల క్రితం ఇలానే వరద వచ్చి పంటలను నష్టం చేసిందని మళ్లీ ఇప్పుడు వరి పంటలను నష్టం చేసిందని అన్నదాతల ఆవేదన కామారంలో దాదాపు 150 ఎకరాలు నీట మునిగిన దృశ్యం. చేతికి వచ్చిన పంటను నష్టం చేసిన వర్షం అని కన్నీరు మున్నీరయ్యారు .ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు.

## మొంథా తుఫాన్ ప్రభావం వలన అపార నష్టాన్ని నివారించుటకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

**- మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకన్న**



కేసముద్రం,అక్టోబర్ 30: వరి పంట వరిపైరు నేలకొరిగితే వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కిందపడిపో వచ్చు. వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురుగునీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి. నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలి. దాన్యం మొలకెత్తకుండా 5శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలి. భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దు. వరి కోతలను వాయిదా వేసుకోవాలి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలి. మొక్కజొన్న పంట పూత లేదా గింజ అభివృద్ధి దశలో పంటలు నేలకొరిగే అవకాశముంది. మొక్కలను దగ్గరగా గట్టి ఒకదానికొ కటి ఆసరా ఉండేలా చేయాలి. పంట పొలాల్లో వర్షం నీరు నిలవ కుండా చూసుకోవాలి. కోతకు వచ్చిన మొక్క జొన్న పంటను వర్షం తగ్గే వరకు కోయకుండా వాయిదా వేయాలి. ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ కవర్ల కింద కప్పి ఉంచాలి. పత్తి పంట..తుపాను హెచ్చరికల నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలి. నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుళ్లిపోయే ప్రమాదముంది. వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలి. ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసు కోవాలి. అధిక తేమ వల్ల కాయలు కుళ్లిపోతాయి. దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుంది. దీని నివా రణకు ప్రొపికొనాజోల్ 200 మిల్లీలీటర్లను ఎకరానికి పిచికారీ చేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్పడితే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి తడి వాతావరణం వల్ల పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగు తుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.50గ్రాము లను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కూరగాయల పంటలో టమాటా, మిరప మొక్కలు గాలికి పడిపో కుండా కర్రలు, తీగలతో ఊతమివ్వాలి. తీగజాతి కూరగాయల పందిళ్లను పటిష్ఠపరచాలి. కొత్తగా వేసిన నారుమళ్లపై వాననీరు పడ కుండా ఏర్పాట్లు చేయాలి. పడిపోయిన మొక్క లను జాగ్రత్తగా నిలబెట్టి వాటి మొదళ్ల చుట్టూ మట్టిని ఎగదోయాలి. నారుకుళ్లు తెగులు నివా రణకు 3గ్రాముల కాఫర్ ఆక్సీక్లోరైడ్ ను లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లు తడిసేలా చల్లాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



కేసముద్రం,అక్టోబర్ 30: తుఫాను ప్రభావంతో చేతికి అందిన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి పరిహారం చెల్లించి ఆదుకోవాలని మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అనేక విధాలుగా రైతులు ఈ ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో కోత దశకు వస్తున్న నేపథ్యంలో ఈ తుపాను కారణంగా నియోజకవర్గంలో అనేకచోట్ల వరిచేను నీలమట్టం కావడం, రైతులు పార్టీ నాయకుల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు.ఈ మేరకు గురువారం స్థానిక మండల నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కేసముద్రం మండలం ధన్నసరి గ్రామంలో నేలమట్టమైన వరి పంటను పరిశీలించారు.తక్షణమే సంబంధిత అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి బాధిత రైతులకు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బానోతు వెంకన్న నాయక్, బిర్రు వెంకన్న, బానోత్ శ్రీను నాయక్, బండారు గోపి, వంగల అశోక్, భానోత్ భీమన్న, గణేష్,బాదావత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే భాధ్యత ప్రభుత్వానిదే

- ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్ట పరిహారం చెల్లించాలి
- నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి, అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : యూరియా కొరతతోనే నష్టపోయిన రైతులను నిండా ముంచిన తుఫాను నిండా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నష్టపోయిన రైతులలో ధైర్యం నింపనడానికి కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. మార్క్ ఫెడ్, సీసీఐ కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతోనే రైతులు పంటలను కోతకు వచ్చిన కూడా చెలలో ఉండటం వల్ల తుఫాను ప్రభావంతో ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలన్నారు. అసమర్ధ పాలనలో అనేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో పంట నష్టపోయిన రైతును రెండు సార్లు స్వయానా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు ధైర్యం నింపి ఎకరాకు పది వేల రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందించినట్లు తెలిపారు. తుఫాను వల్ల నష్టపోయిన పంటలను నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆరు మండలాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు ధైర్యాన్ని నింపి భరోసా కల్పించారని తెలిపారు.క్రాఫ్ట్ బుకింగ్ పోర్టల్ లో నమోదు చేసిన పంటల ప్రకారంగా ప్రతి ఎకరాకు 25000 ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలుగా అకాల వర్షాలతో పంటలు నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారాన్ని అందించలేదని తెలిపారు. నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.



# రహదారులకు మహర్దశ

- భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వం
- నెరవేరునున్న ఎన్నో ఏళ్ల కల
- గ్రామాలలో మారనున్న రోడ్ల రూపు రేఖలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 26 | Medak | Medak | Ramayampet | Providing BT on R/ Harijanawada Primary school to Raghupahu gutta at | 260.00 |
| 27 | Jangaon | Ghanpur (Stn) | Lingala Ghanpur | Road from PWD road to Turkagudem H/o Cheetur (V) | 45.00 |
| 28 | Bhadradri Kothagudem | Aswaraopet | Dammapet | Laying CC road from CC road to palle prakruthi vanam of Seetharampuram village | 100.00 |
| 29 | Nagarkurnool | Nagarkurnool | Tadoor | Providing BT road from PW road Indrakal to Tadoor (v) (M) | 270.00 |
| 30 | Karimnagar | Choppadandi | Choppadandi | T01 to Gummlapur PWD Road via Sainik School & Mallannapalli Temple | 330.00 |
| 31 | Rajanna Sircilla | Sircilla | Thangallapally | Road from Nerella to ISKCON temple at Nerella Village of Thangallapally Mandal | 250.00 |
| 32 | Jangaon | Ghanpur (Stn) | Lingala Ghanpur | R/K Kistagudem to SC colony in Lingala Ghanpur Mandal of Jangaon District | 355.00 |
| | | | | Total | 7443.00 |

3. The amount sanctioned in Para (2) above shall be met from the following Head of Accounts:-

లింగాలఘణపుర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపుర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో రహదారుల మరమత్తులకై రాష్ట్ర ప్రభుత్వం సమస్య తీవ్రంగా ఉన్న చోట్ల మరమ్మతులు, కొత్త రహదారుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రహదారుల నిర్మానికై పిడబ్ల్యుడి రోడ్ నుండి తూర్కగూడెం (చీటూరు) వరకు రోడ్డు బిటి రోడ్డు కోసం 45లక్షల రూపాయలు మంజూరు. కిష్టగూడెం నుండి నుండి ఎస్సీ కాలనీ (వైకుంఠధామం) వరకు బిటి రోడ్డు కోసం 3కోట్ల 55 లక్షలు మంజూరు మండలంలోనీ రోడ్లకు 4 కోట్లకు పైగా నిధులు మంజూరు అయ్యాయి అనీ తదనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు శివ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధిలో కడియం శ్రీహరి ఆలోచన గొప్పది అని ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం మా అదృష్టం అని నియోజకవర్గంలో ప్రతి గ్రామం పైన పట్టుకున్న నాయకుడు మా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆనీ అన్నారు.నిధులు మంజూరు చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్స్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 30 మేజర్ న్యూస్):- జనగామలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్స్ వెంకటరమణ, తేజస్విని జనగామ పట్టణంలోని ధర్మాకంచలో ఉన్నా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈరోజు ఆకస్మికంగా సందర్శించిన డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ వెంకటరమణ, తేజస్విని ఈ సందర్భంగా అక్కడ ఉన్నా మెడికల్ ఆఫీసర్ శ్రీతేజను మరియు వారి బృందాన్ని అక్కడి సేవలు వివరాలు అడిగి తెల్సుకున్నారు ఈ నేపథ్యంలో వచ్చే రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని అనంతరం వారు కూడా కొన్ని పరీక్షలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ తేజ. సూపర్వైజర్ వి రమేష్ మరియు యూపీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు

# తుఫాన్ తో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి

## - సిపిఎం మండల కార్యదర్శి గౌడిశాల వెంకన్న



కేసముద్రం,అక్టోబర్ 30: కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం వరి,పత్తి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా గౌడిశాల వెంకన్న మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటలు కోత దశలో ఉండగా తుఫాన్ తో నీట మునిగి నేలకొరిగి పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం, పత్తి చేనుకు ఎకరాకు రూ.30 వేలు అందజేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాదా శ్రీనివాస్ గౌడ్, తులసి మొగ్గ శేఖర్,చిక్కుడు శంకర్,రమేష్,తులసి మొగ్గ వెంకన్న,మయ్య మహేందర్, వల్లపు వెంకన్న, పొన్నాల ఉపేందర్,గౌండ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్‌గా గటిక విజయ్ కుమార్



నెక్కొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ గా నెక్కొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ లో గురువారం నియామక పత్రం విజయ్ కుమార్ కు అందించారు. వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన విజయ్ కుమార్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులుగా ఉన్నారు. సీనియర్ జర్నలిస్టు అయిన విజయకుమార్ పలు సామాజిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు.హైదరాబాదులోని అశోక హొటల్ లో తెలంగాణ బీసీ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడం పై చర్చ జరిగింది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించడంతోపాటు చట్టసభల్లో కూడా బీసీ రిజర్వేషన్లు సాధించి రాజ్యాధికారంలో వాటా దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు పోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు త్వరలోనే బీసీ జేఏసీ చైర్మన్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ రథయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఎందుకోసం జిల్లా నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్ అని కూడా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు.

# మొంథా ప్రభావిత పంటల పరిశీలన

- క్షేత్రస్థాయిలో పంటలు నష్టాన్ని ప్రాథమిక అంచనా వేశాం
- మొంథా తుఫాన్ ప్రభావం నష్ట నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి వాహిని



దంతాలపల్లి,అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దాట్ల,నిదానపురం,కుమ్మరికుంట్ల, గున్నెపల్లి,రేపోని,లక్ష్మీపురం,రామవరం గ్రామాల శివారులో మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా దెబ్బతిన్న వరి, పత్తి,ఇతర పంటలను పంటలను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి వాహిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేశామని, పూర్తి నివేదికను త్వరలో ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.అపార నష్టాన్ని నివారించుటకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు కింది సూచనలు చేశారు.

**వరి పైరు నేలకొరిగితే**

వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కిందపడిపోవచ్చు.వరి పైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి.నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలి.దాన్యం మొలకెత్తకుండా 5 శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలి.భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దు. వరి కోతలను వాయిదా వేసుకోవాలి.కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలి.

**మొక్కజొన్న పంట**

పూత లేదా గింజ అభివృద్ధి దశలో పంటలు నేలకొరిగే అవకాశముంది. మొక్కలను దగ్గరగా గట్టి ఒకదానికొకటి ఆసరా ఉండేలా చేయాలి.పంట పొలాల్లో వర్షం నీరు నిలవకుండా చూసుకోవాలి.కోతకు వచ్చిన మొక్కజొన్న పంటను వర్షం తగ్గే వరకు కోయకుండా వాయిదా వేయాలి.ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ కవర్ల కింద కప్పి ఉంచాలి.

**పత్తి పంట**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలి.నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుళ్లిపోయే ప్రమాదముంది. వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలి.ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలి.అధిక తేమ వల్ల కాయలు కుళ్లిపోతాయి. దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుంది. దీని నివారణకు ప్రొపికొనాజోల్ 200మిల్లీలీటర్లను ఎకరానికి పిచికారీ చేయాలి.వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్పడితే బోరాక్స్ 1.50 గ్రాములను లీటరు నీటికి కలిపి చల్లాలి.తడి వాతావరణం వల్ల పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగు తుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.50 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**కూరగాయల పంటలో**

టమాటా, మిరప మొక్కలు గాలికి పడిపోకుండా కర్రలు,తీగలతో ఊతమివ్వాలి. తీగజాతి కూరగాయల పందిళ్లను పటిష్ఠపరచాలి.కొత్తగా వేసిన నారుమళ్ల పై వాన నీరు పడకుండా ఏర్పాట్లు చేయాలి. పడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి వాటి మొదళ్ల చుట్టూ మట్టిని ఎగదోయాలి.నారుకుళ్లు తెగులు నివారణకు 3 గ్రాముల కాఫర్ ఆక్సీక్లోరైడ్ను లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లు తడిసేలా చల్లాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్,ఉదయ్ కిరణ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.









# వరద నీటిలో కొట్టుకుపోయిన వరిధాన్యం

- రైతన్నకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిన మొంథా తుఫాన్
- నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి: స్థానిక రైతులు

దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : మెంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షం అన్నదాతలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన రైతు భాషిపాక సాయిలు తన వ్యవసాయ భూమిలో ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటలో వచ్చిన ఒక ట్రాక్టర్ ధాన్యాన్ని తిండి గింజలకని గ్రామ మాలవాగు సమీపంలోని బ్రిడ్జిపై ఎండబోసి రాత్రివేళ ఆ ధాన్యంపై పరదా కప్పి వెళ్ళాడు. మెంథా తుపాన్ ప్రభావంతో బుధవారం రాత్రి వచ్చిన వరద ధాటికి ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయి తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందని రైతు గుండెలు బాదుకుంటూ బోరున విలపించాడు. ఎంతో శ్రమించి, అప్పులు చేసి పండించిన వరి ధాన్యం ఈ ఆకస్మిక తుఫాను ధాటికి పూర్తిగా కొట్టుకుపోయి తీవ్ర నష్టాన్ని కలిగించిందని, ధాన్యం వరదలో కొట్టుకుపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. నెలల తరబడి కష్టపడి, పెట్టుబడి పెట్టి పండించిన పంట మొత్తం ఒక్క రాత్రి వర్షానికే ఆగమైందని, మా కష్టం అంతా వృథా అయ్యింది, అప్పులు చేసి వ్యవసాయం చేశామంటూ రైతు కన్నీటిపర్యంతం అవ్వడం పలువురి రైతుల హృదయాలను కలచివేసింది. తుపాను ప్రభావం తో నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు కోరారు.





# భారీ వర్షానికి నేలకొరిగిన వరి పంట

- ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతుల ఆవేదన





దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చే సమయంలో మొంథా తుఫాను ప్రభావంతో బుధవారం ఎడతెరిపి లేకుండా వీచిన ఈదురుగాలులు, కురిసిన భారీ వర్షాలకు దేవరుప్పుల మండలంలోని చౌడూరు గ్రామ రైతు ఇనుముల యాదగిరి కి చెందిన నాలుగు ఎకరాల వరి పంట, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషపెల్లి దేవయ్య కు చెందిన మూడు ఎకరాల వరి పంట నేలకొరిగి పూర్తిగా దెబ్బతిన్నదని, కోత దశలో ఉన్న పంట నేలకొరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం వల్ల భారీగా పంట నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# కల్వర్టులో పడి వ్యక్తి మృతి



భీమదేవరపల్లి, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య) :హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా కని పిం చింది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన అప్పని నాగేంద్రం(58) దుర్మరణం పాలయ్యారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న నాగేంద్రం విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా వాన ఉధృతి పెరిగింది. గ్రామానికి వెళ్లే కల్వర్టు నీటితో నిండి పోవడంతో దారి కనిపించక కల్వర్టులో పడి మరణించాడు. మృతుడు గతం లో రోడ్డు ప్రమాదంలో ఒక కన్ను కోల్పోయినట్లు గ్రామస్థులు చెప్పారు. నాగేంద్రం భార్య అనిత ఫిర్యాదు మేరకు ముల్కనూర్ పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# నేల వాలిన వరి పొలం

- కోత దశలో తీరని నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలి
- లబోదిబో మంటున్న రైతులు





దంతాలపల్లి,అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుఫాన్ కారణంగా బుదవారం మండలంలో కురిసిన అకాల వర్షం పలు పంటల పై విధ్వంసం సృష్టించింది. ఈదురు గాలులతో వచ్చిన భారీ వర్షం కారణంగా కోత దశకు వచ్చిన వరి పొలాలన్ని నేల వాలిపోయాయి.మండలంలోని రేపోని గ్రామానికి చెందిన రైతు సాదు రాం రెడ్డి తనకున్న వ్యవసాయ క్షేత్రంలో 13 ఎకరాలలో వరి సాగు చేశాడు.ఇందు కోసం పెట్టుబడిగా సుమారు రు.3 లక్షలు వెచ్చించి సాగు చేశాడు.ఎన్నో ఆటుపోట్లకు ఎదుర్కొని ఎకరానికి బస్తా యూరియా చొప్పున వేశాడు. వరి పొలం ఏపుగా పెరిగింది కోత దశకు వచ్చింది.అకాల వర్షానికి వరద నీరు చేరుకోవడంతో పొలమంతా నేలకొరిగింది. చేతికొచ్చిన పంట కళ్ళముందే ధ్వంసం కావడంతో బాధిత రైతు రాం రెడ్డి కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

# నీటిలో తేలియాడుతున్న వరి ధాన్యం

**- రైతన్నలను నిండా ముంచిన మెంథా తుఫాన్**
**- ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: స్థానిక రైతులు**





కొడకండ్ల,అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మెంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షం అన్నదాతలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. కొడకండ్ల,మండలంలోని బోడతండ గ్రామానికి చెందిన రైతు గుగులోతు నరసింహా నాయక్ తన వ్యవసాయ భూమిలో ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట నీటి పాలు అయిందిఅని ధాన్యాన్ని తిండి కోసం ఒక్క ఎకరంలో తిండి గింజలకని గ్రామ సమీపం ఒక్క ఎకరా భూమిని సాగు చేసినా ధాన్యంపై పరదా మెంథా తుపాన్ ప్రభావంతో బుధవారం రాత్రి వచ్చిన వరద ధాటికి ధాన్యం పూర్తిగా నష్టంవాటిల్లి తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందని రైతు గుండెలు బాదుకుంటూ బోరున విలపించాడు. ఎంతో శ్రమించి, అప్పులు చేసి పండించిన వరి ధాన్యం ఈ ఆకస్మిక తుఫాను ధాటికి పూర్తిగా కొట్టుకుపోయి తీవ్ర నష్టాన్ని కలిగించిందని, ధాన్యం వరదలో కొట్టుకుపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. నెలల తరబడి కష్టపడి, పెట్టుబడి పెట్టి పండించిన పంట మొత్తం ఒక్క రాత్రి వర్షానికే ఆగమైందని, మా కష్టం అంతా వృథా అయ్యింది, అప్పులు చేసి వ్యవసాయం చేశామంటూ రైతు కన్నీటిపర్యంతం అవ్వడం పలువురి రైతుల హృదయాలను కలచివేసింది. తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు కోరారు.



# రైతులను నిండా ముంచిన మొంథా తుఫాన్

**- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**- రైతులకు వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలి**
**- రైతుల డిమాండ్**



ఇనుగుర్తి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఇనుగుర్తి మండలంలో బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి దాదాపు 700 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో భారీ వర్షానికి నష్టపోయిన పంట పొలాలను గురువారం మండల వ్యవసాయ అధికారి తమ సిబ్బందితో కలిసి వర్షానికి దెబ్బ తిన్న రైతుల పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు.వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కిందపడిపోవచ్చని వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలని నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలని దాన్యం మొలకెత్తకుండా 5శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దని వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని అన్నారు.కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని తుఫాను హెచ్చరికల నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలని అన్నారు.నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుళ్లిపోయే ప్రమాదముంది కావున వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలని అన్నారు.ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలని అధిక తేమ వల్ల కాయలు కుళ్లిపోయి దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుంది కాబట్టి దీన్ని నివారించడానికి ప్రొపికొనాజోల్ 200మిల్లీ లీటర్లను ఎకరానికి పిచికారీ చేయాలని అన్నారు.వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్పడితే బోరాక్స్ 1.5 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు.తడి వాతావరణం వల్ల పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉంది కావున వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు.



## తుఫాన్ ప్రభావం నష్టాన్ని నివారించుటకు రైతులు జాగ్రత్తలు పాటించాలి

**- మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్**



గూడూరు అక్టోబర్ 30 మేజర్ న్యూస్( సూర్య ): మొంథా తుఫాన్ ప్రభావం నష్టాన్ని నివారించుటకు రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు గురువారం రోజున ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల అధిక నష్టం జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ వరి పంట : వరిపైరు నేలకొరిగితే వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కిందపడిపో వచ్చు. వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురు గునీటిని వీలైనంత త్వరగా తీసివేయాలని నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలన్నారు దాన్యం మొలకెత్తకుండా 5శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలని భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దు. వరి కోతలను వాయిదా వేసుకోవాలని కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలన్నారు,

మొక్కజొన్న పంట : పూత లేదా గింజ అభివృద్ధి దశలో పంటలు నేలకొరిగే అవకాశముంది. మొక్కలను దగ్గరగా గట్టి ఒకదానికొ కటి ఆసరా ఉండేలా చేయాలి.పంట పొలాల్లో వర్షం నీరు నిలవ కుండా చూసుకోవాలి.కోతకు వచ్చిన మొక్కజొన్న పంటను వర్షం తగ్గే వరకు కోయకుండా వాయిదా వేయా లి.ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ కవర్ల కింద కప్పి ఉంచాలని అన్నారు

పత్తి పంట: తుపాను హెచ్చరికల నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలి.నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుళ్లిపోయే ప్రమాదముంది. వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలి.ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలి.అధిక తేమ వల్ల కాయలు కుళ్లిపోతాయి. దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుంది. దీని నివా రణకు ప్రొపికొనాజోల్ 200మిల్లీలీటర్లను ఎకరా నికి పిచికారీ చేయాలి.వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్ప డితే బోరాక్స్ 1.50గ్రాములను లీటరు నీటికి కలిపి చల్లాలి.తడి వాతావరణం వల్ల పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగు తుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.50గ్రాము లను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కూరగాయల పంటలో : టమాటా, మిరప మొక్కలు గాలికి పడిపో కుండా కర్రలు, తీగలతో ఊతమివ్వాలి. తీగజాతి కూరగాయల పందిళ్లను పటిష్ఠ పం చాలి. కొత్తగా వేసిన నారుమళ్లపై వాననీరు పడ కుండా ఏర్పాట్లు చేయాలి. పడిపోయిన మొక్క లను జాగ్రత్తగా నిలబెట్టి వాటి మొదళ్ల చుట్టూ మట్టిని ఎగదోయాలి. నారుకుళ్లు తెగులు నివారణకు 3గ్రాముల కాఫర్ ఆక్సీ క్లోరైడ్ను లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లు తడిసేలా చల్లాలని ఆయన అన్నారు.

## ఘనంగా భాజపా మైనార్టీ మోర్చా అధ్యక్షులు రెహమాన్ పుట్టినరోజువేడుకలు



డోర్నకల్ అక్టోబర్30: మేజర్ న్యూస్ (సూర్య) : డోర్నకల్ పట్టణంలో భాజపా కార్యకర్తలు నాయకులు మైనారిటీ నాయకులు రెహ్మాన్ అభిమానులు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందరు కలిసి కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు మిఠాయిలు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ వేడుకలో మల్లికార్జున్. లక్ష్మీనారాయణ దాస్.హర్షవర్ధన్.శేఖర్. రాంకుమార్.రవి.మహేష్.ఉపేందర్. రాజేష్.మనోహర్.జలంధర్.బిందు కుమార్, కిషోర్, జన్నరాజు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
- అధైర్య పడకండి అండగా మేమున్నాం
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



పెద్దవంగర, అక్టోబర్ 30, సూర్య న్యూస్ ): తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. గురువారం పెద్దవంగర మండల కేంద్రం నుండి ఉప్పరగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పై బుధవారం కురిసిన వానకు వర్షపు నీరు పొంగి పొర్లడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని పంట నష్టపోయిన రైతులు ఎవరు కూడా అధైర్య పడద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అధిక వర్షాలు ఉన్నందున ఎవరైనా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర తహసిల్దార్ మహేందర్ ఎంపీడీవో వేణుమాధవ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను, తడిసిన మక్కలు

# పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 30.మండల వ్యవసాయ అధికారి కే.రాజు,వ్యవసాయ విస్తరణాధికారులు మండలంలోని బయ్యారం, జగ్గుతండా, నామాలపాడు,కోటగడ్డ, పందిపంపుల గ్రామాలలో ప్రాథమిక పంట నష్టాన్ని అంచనా వేయుటకు గురువారం గ్రామాల్లో పర్యటించారు.పాకాల వాగు,పందిపంపుల వాగు పరిసర ప్రాంతాల్లోని వరి పంటలు నీట మునిగినట్లు తెలిపారు.మొత్తం 2,488 ఎకరాల వరి పంట 1,639 మంది రైతులకు చెందినది, 192 ఎకరాల పత్తి పంట 154 మంది రైతులకు చెందినదిగా గుర్తించినట్లు తెలిపారు.ప్రాథమిక పంట నష్టం గుర్తించి వ్యవసాయ కమిషనరేట్‌కు నివేదించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రైతులను కలసి,తుఫాన్ విపత్కర పరిస్థితి గురించి వివరిస్తూ,రైతులను ఓదార్చి వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయం నుండి అనుమతి లభించిన వెంటనే క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా పూర్తి స్థాయి పంట నష్టం లెక్కింపు (ఎన్యుమరేషన్) చేపడతామని,అర్హులైన రైతులకు పంట నష్ట పరిహారం అందచెయ్యడం జరుగుతుందని మండల రైతులకు ఏఓ రాజు హామీ ఇచ్చారు. రహదారులపై మొక్కజొన్న పంటను ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడి,పంటను వర్షం నుండి రక్షించుకునే విధంగా టార్పాలిన్‌లతో కప్పి సురక్షితంగా





ఉంచాలని సూచించారు.బయ్యారం పెద్ద చెరువు ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ప్రస్తుతం పరిస్థితి సజావుగా ఉందనీ,అలిగేరు పూర్తిగా నియంత్రణలో ఉందనీ తెలిపారు.మండలంలోని రైతులు ప్రస్తుత వర్షాలు,తుఫాన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు నాగరాజు, తేజస్విని, ఫయాజ్,అఖిల్, రైతులు భాస్కర్ రెడ్డి, వెంకటనారాయణ, పగడాల శ్రీనివాస్,వన్నం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ ప్రభావంతో పంటలకు తీవ్ర నష్టం

- ప్రభుత్వం నష్టపోయిన పంటలను గుర్తించి రైతులను ఆదుకోవాలి





దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలో గత రెండు రోజులు కురిసిన మొంథా తుపాన్ ప్రభావంతో వేరుశనగ, పత్తి చేలు నీట మునిగాయని, వరి పంట మొత్తం నేలకొరిగి ఆందోళన చెందుతున్నామని మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన రైతు బోరెమ్ నరేందర్ రెడ్డి అన్నారు. పెట్టుబడి పెట్టి పంటలు చేతికి అందుతాయన్న తరుణంలో అకాల వర్షం శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఐదు ఎకరాల వేరుశనగ, ఐదు ఎకరాల పత్తి చేను నీట మునిగిందని, మూడు ఎకరాల వరి పంట నేలకొరిగిందని దీనివల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వేరుశనగ పూత దశలో నీటిలో మునగడం వల్ల చేను మొత్తం పనికిరాకుండా జాలు పట్టిపోయిందని పూత, ఖాతా రాదని రైతు బోరున విలపించాడు. ప్రభుత్వం నష్టపోయిన రైతుల పంటల వివరాలను సేకరించి నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.

# భారీ వర్షానికి ఇంటి గోడ కూలి వృద్ధురాలు మృతి





గూడూరు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఇంటి గోడ కూలి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలోని గాజుల గట్టు గ్రామంలో చోటుచేసుకుంది స్థానికుల తెలిపిన ప్రకారం మండలంలోని గాజుల గట్టు గ్రామం పంచాయతీ పరిధిలోని గాజుల గట్టు గ్రామంలో కోలా రామక్క వయసు( 65) బుధవారం రోజు రాత్రి తన గుడిసెలో నిద్రిస్తుండగా కురిసిన భారీ వర్షంతో నానిన ఇంటి మట్టి గోడ కూలి మృతి చెందిన రామక్క ఉదయం ఎంత సేపటికి ఇంటి బయటకి రాకపోవడంతో గుడిసెలోకి వెళ్లి చూసిన స్థానికులు రామక్క పై గోడ కూలి ఉండడాన్ని గమనించి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారని తెలిపారు.

# నాయిని శ్రీనివాస్ రెడ్డి దీక్షకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల సంఘీభావం



బయ్యారం,మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 30 : బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు సెంటర్లో నాయిని శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ ప్రెసిడెంట్ పై సొంత పార్టీకి చెందిన రౌడీ మూకలు హత్యాయత్నంలో భాగంగా దాడి చేసిన సందర్భంలో ఐదుగురుపై అయినటువంటి హత్యాయత్నం కేసులో కూడా ఈనాటికి పోలీసులు అరెస్టు చేయకపోవడం విడ్డూరంగా ఉంది ఇది ఎవరి మెప్పు కోసం..ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రజలను కన్నుకు రెప్పలా కాపాడే పోలీస్ యంత్రాంగమే దాడులు నిర్వహిస్తున్న రౌడీ మూకలకు వత్తాసు పలకడం అన్యాయమైన చర్య అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.. దీనికి ప్రత్యక్ష సాక్షమే అధికార పార్టీ నాయకులపై దాడి, దీక్ష శిబిరాలు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సుమారు రెండు సంవత్సరాలు పూర్తి కాకముందే బయ్యారం మండలంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని రౌడీ మూకలు రాజ్యమేలే ఎటువంటి పరిస్థితి తీసుకోవలసినప్పటికీ బయ్యారంలో సామాన్యులపై జరిగే అత్యాయత్నాలు, దాడులు, ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపించే విధంగా బయ్యారం మారుతుందని ఆవేదన చెందుతున్నాము. గతంలో ఎన్ని రకాల పార్టీలు ఉన్నా నక్సలిజం ఉన్న స్వేచ్ఛ వాతావరణంలో ప్రజలు జీవనం కొనసాగించారు..కానీ ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో తప్పుచేసి, అక్రమాలు చేసి, అన్యాయాలు చేసి, మోసాలు చేసి మేము చేసిందే రైట్ అనే విధంగా భయభ్రాంతులకు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అహంకారపూరితమైన రౌడీయిజాన్ని బయ్యారంలో కొనసాగిస్తుంటే ప్రభుత్వంలో భాగమైనటువంటి పోలీస్ వ్యవస్థ బయ్యారంలో ఉన్నట్ల లేనట్లా...?? అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న వారిని గాని, సామాన్య వ్యక్తులను గాని అతి చిన్న విషయాల పైన స్టేషన్ కు పిలిపించి వారిపై చట్టపరమైన చర్యలకు ఏమాత్రం సమయం కూడా ఇవ్వకుండా చేసేటువంటి పోలీసు వ్యవస్థ వీరిని కాపాడే ప్రయత్నం ఎందుకు చేస్తున్నట్టు..?

ఎవరి మెప్పు కోసం చేస్తున్నట్టు...?

ప్రజలకు జరిగే అన్యాయం పైన చర్య తీసుకోవడం ముఖ్యమా.?? ప్రభుత్వంలో పరిపాలనలో ఉన్నటువంటి వారి యొక్క మెప్పు పొందడం ముఖ్యమా..? ఈ సమాజంలో జరిగేటటువంటి అన్యాయం అక్రమాలను దోపిడీలలో రౌడీయిజాన్ని అణిచివేయాలని చెప్పి ప్రభుత్వాలు ఎన్ని చెప్పినప్పటికీ రౌడీలకు సహకరించే పోలీసులుగా మారేటువంటి ప్రయత్నం బయ్యారంలో జరుగుతుందని ప్రజలు ఆ నోట అనుకునే పరిస్థితి ఏర్పడి ఈ మండలంలో భయభ్రాంతులకు ప్రజలు గురవుతున్నారు.దయచేసి మేము కోరుకునే విన్నపం ఈ మండలం ఒకప్పుడు ఏ విధంగా ప్రశాంతంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ప్రశాంతమైనటువంటి వాతావరణంలో, రాజకీయాలలో ప్రజా శ్రేయస్సును నడిపించారో ఆ పద్ధతిలో ఈ మండలంలో మళ్లీ ఆ పరిపాలనలు రావాలని కోరుతున్నాము.దానికి పూర్తి బాధ్యతగా లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం లో లేకుండా సక్రమమైన మార్గంలో ప్రజా శ్రేయస్సు కోరి, ప్రజల బాగోగులు కోరి వారికి జరిగే అన్యాయాలు, అక్రమాల నుంచి బయటికి తీసే అటువంటి ప్రముఖమైనటువంటి పాత్ర పోలీస్ వ్యవస్థది. కాబట్టి మీ యొక్క డ్యూటీలను గాని , చట్టం యొక్క విధానాన్ని గాని అనుసరించి ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేయాలని ఈ విధంగా నాయిని శ్రీనివాస్ రెడ్డి మరియు చల్ల గోవర్ధన్ ఇంకా కొంతమంది మిత్రులు వీరందరిపై దాడి చేసినటువంటి రౌడీ మూకల ను తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలందరి తరపున బిఆర్ఎస్ బయ్యారం మండల పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోత్ మురళి కృష్ణ,బానోత్ లక్ష్మణ్ నాయక్,రెపాకుల వెంకన్న,, సింగారం శ్రీను, జర్పుల శ్రీను, జగన్, రాము,కీర్తి ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ రెడ్డిపై దాడి, హత్యయత్నం చేసిన దొషులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి

### – బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 30. బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిపై దాడికి నిరసన దీక్ష చేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా బయ్యారం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, వన్నం రామారావు, బొల్లెపెల్లి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ ఊకే రామ్మూర్తి, బీజ్జ కనకయ్య, కురియాల చంద్రయ్య,నిరసన దీక్షలో కూర్చొని మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా మండల నాయకులు నాయిని శ్రీనివాస్, వన్నం రామారావు మాట్లాడుతూ బయ్యారం మండలంలో గత కొంత కాలం నుండి అరాచక శక్తుల అకృత్యాలు ఎక్కువ అయ్యాయని కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ కష్ట కాలంలో పని చేసిన పార్టీ బాద్యుడిపై భౌతిక దాడి చేసి 44 రోజులు అవుతున్న నిందితులని ఎందుకు రిమాండ్ చెయ్యలేదు అని, అధికార బలంతో కేసును పక్క దొవ పట్టించే విషయం తెలిసిదే.రోడ్డుపై నిరసన దీక్ష చేయడం అది అధికార పార్టీ నాయకుడు రోడ్డు ఎక్కడం ఏమిటీ అని ఇదేనా ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకునికే రక్షణ లేదని సామాన్యుల పరిస్థితి ఏమిటి అని అన్నారు.దొషులని శిక్షంచే వరకు ఊరుకునే ప్రసక్తి లేదని తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు రౌడీ ముదిరి రాజకీయ నాయకులు అవుతున్నారని పోలీస్ వారు శాంతి భద్రతలని కాపాడాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని దొషులని వెంటనే రిమాండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## మౌలా పార్థివదేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 30.బయ్యారం మండల కేంద్రంలోని ముస్తఫానగర్ కాలనీ కి చెందిన ఎస్కే.మౌలా(60)ఉపాధ్యాయుడు గుండెపోటుతో బుధవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ మౌలా పార్దివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోతు మురళీకృష్ణ,బానోత్ లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,సింగారం శ్రీను,జార్పుల శ్రీను,జగన్, కీర్తి ఉదయ్,గంట రాము,దాసరి రాము,దేవోజీ,వీరన్న, బైగల్ల వీరబాబు, మహేష్,తొట్టి హరీష్,సునీల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట నీటి పాలు

### – కన్నీళ్లు పెడుతున్న రైతన్నలు

### – ఆకేరు ముప్పు ప్రాంతాలను పరిశీలించిన రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్




నర్సింహులపేట అక్టోబర్ 30 సూర్య మేజర్ న్యూస్. భారీగా కృష్ణ వర్షంతో చేతికొచ్చిన పంట పొలాలు నీటి పాలు కన్నీళ్లు పెడుతున్న రైతన్నలు. ఆకేరు ప్రాంతాలను పరిశీలించిన ఆర్డిఓ గణేష్. గురువారం మండలంలోని కౌసల్య దేవిపల్లి ఆకేరు వాగు, రామన్నగూడెం, కొమ్ములవంచ వరద ప్రవాహాన్ని పరిశీలించిన రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్. బుధవారం కురిసిన భారీ వర్షానికి చెరువులు,కుంటలు నిండి ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. ఆరుగాలం శ్రమించి యూరియా కొరతో తో నాన్న ఇబ్బందులు పడి వరి పంటను పండిస్తే చేతికొచ్చిన పంట కళ్ళ ముందు నీళ్లలో మునిగిపోవడంతో పాటు వర్షం బీభత్సానికి చేతికొచ్చిన పంట నేల వారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఆకేరు వాగు పరిహార ప్రాంత రైతులు ప్రజలు విజృంభంగా ప్రవహిస్తున్న ఆకేర్ వాగు వద్దకు రాకూడదని చెరువులు కుంటలు నిండుకుండల్లా ఉన్నందున చాపల వేటకు వెళ్లకూడదని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ బాబు,ఎస్ ఐ సురేష్,ఎంపీ ఓ కిన్నెర యాకయ్య, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

**- ప్రతి ఎకరాకు 25 వేలు ఇవ్వాలి**

**- తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు**



పెద్దవంగర, అక్టోబర్ 30, (సూర్య న్యూస్):తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని ఇవ్వాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో నీట మునిగిన పంటలను పరిశీలించిన అనంతరం బిఆర్ఎస్ నాయకులు స్థానిక తాసిల్దార్ మహేందర్ కు వినతి పాత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ మండలంలోని పత్తి, వరి,మొక్కజొన్న, మిరప పంటలు విపరీతంగా నేలకోరిగాయని పంట చేతికందే సమయంలో రైతులు నష్టపోయి లబోదిబోమంటున్నారని, రైతులకు ఒక ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని వెంటనే ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, కనుకుంట్ల వెంకన్న, చలిదండి సుధాకర్, కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి, బొమ్మిడి కృష్ణారెడ్డి, మహిపాల్ రెడ్డి, చిలుక బిక్షపతి, ఎర్ర వెంకన్న, గద్దల వెంకన్న, జాటోత్ శంకర్, రామ్ పాక నారాయణ, బొల్లు సతీష్, శేఖర్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన

# ర్యాలీనీ విజయవంతం చేయండి

**- కళ్ళపల్లి ప్రణదీప్ మాదిగ,చింతం సిద్దు మాదిగ**

నర్సంపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 6న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద చెప్పుతో దాడి చేసిన దుండగుడిపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీనీ విజయవంతం చేయాలని ఎం.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సన్నహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ నేత ఎమ్.ఎస్.పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్ళపెల్లి ప్రణదీప్ మాదిగ,ఎమ్.ఎస్.ఏఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణించాలని,ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న బిఆర్ గవాయ్ దళితుడు కాబట్టే ఇలా పాశవికంగా దాడి చేశారని తెలియజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన దుండగుడిపై తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దళితుల నిరసన ప్రదర్శన దేశవ్యాప్తంగా ఉధృతం కాకముందే దుండగుడిని తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే జరగబోయే తీవ్ర పరిణామాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీకి వరంగల్ జిల్లా దళిత విద్యార్థి అధిక సంఖ్య పాల్గొనీ విజయవంతం చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు ఆరూరి పరమేష్ మాదిగ, నవీన్, ప్రశాంత్, జశ్వంత్, మహేష్, శీను, తన్విస్,శేఖర్, రాహుల్, మహేష,నితిన్, సిద్దు, తేజ, వాసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# మొంథా తుఫాన్ బీభత్సం

**- కూలిపోయిన ఇండ్లు**



దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం, చిన్నమడూర్ గ్రామాలలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా బుధవారం రాత్రి



చిన్నమడూరు గ్రామానికి చెందిన కొలుపుల నరసమ్మ భర్త నరసయ్య లకు చెందిన పెంకుటిల్లు గోడలు, పైకప్పు, ధర్మపురం గ్రామానికి చెందిన రుద్రోజు సత్తయ్య పెంకుటిల్లు యొక్క గోడ కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో కుటుంబ సభ్యులంతా ఇంటి బయటే ఉండడం వల్ల ప్రమాదం తప్పింది. వర్షాల కారణంగా మా ఇల్లు పూర్తిగా ధ్వంసమైందని, బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న చిన్నమడూర్ జిపిఓ అజీముద్దీన్ ధర్మాపురం జిపిఓ రాజా రమేష్ లు ఎమ్మార్వో ఆడెపు అండాలు ఆదేశాల మేరకు ఘటన స్థలాలకు వేరువేరుగా చేరుకుని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. పరిస్థితిని పరిశీలించి సంబంధిత పై అధికారులకు సమాచారం అందించారు. తుఫాన్ ప్రభావంతో గ్రామంలో మరిన్ని ఇళ్లు దెబ్బతినే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలకు తగిన సహాయం అందేలా కృషి చేయాలని కోరారు.

# చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి

**- నష్టాన్ని అంచనా వేసి ప్రజలను ఆదుకోవాలి**

**- జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**








చెన్నారావుపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుఫాన్ వల్ల వివిధ రూపాలలో నష్టపోయిన ప్రజానీకాన్ని అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంటజీఎంపీ ఎ స్ఊవరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని కోరారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలోని బోళ్ల కుమారస్వామి గొర్రెల మేత కోసం అడవికి వెళ్లగా మొ%శీ%థా తుఫాన్ వల్ల వర్షం ఎక్కువై పక్కనే ఉన్న చెరువు మత్తడి పోయాక మత్తడి ఎక్కువ కావడంతో అడవిలోనే అడవిలోనే ఉంచగా ఆ వర్షానికి 25 గొర్రెలు చనిపోయినవి గొర్రెలు,మేకల పెంపకందార్ల జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని, ఆ కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, అదేవిధంగా పంట నష్టాన్ని అంచనా వేసి పత్తి, వరి, మొక్కజొన్న రైతుల ఆదుకోవాలని ఆయన అన్నారు, ఎకరానికి 20వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, వివిధ రూపాల్లో నష్టపోయిన ప్రజానీకానికి నష్టపరిహారం అంచనా వేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్ట పరిహారం అందించాలి

## - తడుక వినయ్ గౌడ్



నల్లబెల్లి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు.గురువారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్ గౌడ్ మాట్లాడుతూ..కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట,వెన్ను దశలో ఉన్న పంట నేలకొరిగి కంకులు నీటిలో నానుతున్నాయని తెలిపారు.ఫలితంగా దిగుబడి తగ్గడంతోపాటు ఖర్చులు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తుపాను గురించి సకాలంలో హెచ్చరికలు చేయడంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయకపోవడంతోనే భారీగా పంట నష్టం జరిగిదన్నారు. పెనుగాలుల కారణంగా పంటలు భారీగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.తక్షణమే పంట నష్టం గురించి అంచనా వేసేందుకు వ్యవసాయ,రెవెన్యూ శాఖల అధికారులతో బృందాలను వేసి,పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి జాబితాను రూపొందించాలని కోరారు.ఎకరాకు వరికి రూ.25 వేలు,మొక్కజొన్న, పత్తి వంటి పంటలకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం రైతులను,కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి,మండల కార్యదర్శి బూర కృష్ణ, మండల నాయకులు వల్లే పర్వాతలు,బోట్ల ప్రతాప్,నాగిరెడ్డి రాజిరెడ్డి,బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి, నాగపూరి సాగర్,కొలిపాక దేవేందర్ పార్టీ నాయకులు కొనుకటి మధుకర్,చెంచు వినయ్ పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన జక్కుల రవీందర్ యాదవ్



కాజీపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మొంధా తుఫాన్ వలన కురిసిన భారీ వర్షాల కారణంగా కాజీపేటలోని 62వ డివిజన్ లో గల ఎస్సీ కాలనీ, రహమత్ నగర్, పెద్దమ్మ హిల్స్ కాలనీ, మంతుర్తి ఐలయ్య కాలనీ, పోచమ్మ గుట్ట, విష్ణుపురి పరిధిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కాలనీలు సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకుని, మున్సిపాలిటీ సిబ్బందితో డ్రైనేజీ మరమ్మతులు చేయించి, శానిటేషన్ పనులను చేయించడం జరిగింది. తుఫాన్ ప్రభావము ఇంకా ఉన్నందున అత్యవసరం ఉంటే గాని ప్రజలు బయటికి రావద్దని, చుట్టుపక్కన డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ముఖ్యంగా కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని 62వ డివిజన్ ప్రజలను అప్రమత్తం చేసిన జక్కుల రవీందర్ యాదవ్.

## రైతులు జాగ్రత్తలు పాటించాలి

### - పత్తి, వరి, మొక్కజొన్న రైతులు తగు సూచనలు పాటించాలి

### - మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్



కొత్త గూడ అక్టోబర్ 30 (మేజర్ న్యూస్( సూర్య ) : మొంథా తుఫాన్ ప్రభావం నష్టాన్ని నివారించుటకు రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం రోజున ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల అధిక నష్టం జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ.. వరి పంట వరిపైరు నేలకొరిగితే వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కిందపడిపో వచ్చు. వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురు గునీటిని వీలైనంత త్వరగా తీసివేయాలని నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలన్నారు . దాన్యం మొలకెత్తకుండా 5శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలనిభారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దు. వరి కోతలను వాయిదా వేసుకోవాలని కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలన్నారు, మొక్కజొన్న పంట పూత లేదా గింజ అభివృద్ధి దశలో పంటలు నేలకొరిగే అవకాశముంది. మొక్కలను దగ్గరగా గట్టి ఒకదానికొకటి ఆసరా ఉండేలా చేయాలి. పంట పొలాల్లో వర్షం నీరు నిలవ కుండా చూసుకోవాలి. కోతకు వచ్చిన మొక్కజొన్న పంటను వర్షం తగ్గే వరకు కోయకుండా వాయిదా వేయాలి.ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ కవర్ల కింద కప్పి ఉంచాలని అన్నారు. పత్తి పంట తుపాను హెచ్చరికల నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలి. నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుళ్లిపోయే ప్రమాదముంది. వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలి. ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలి. అధిక తేమ వల్ల కాయలు కుళ్లిపోతాయి. దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుంది. దీని నివా రణకు ప్రొపికొనాజోల్ 200మిల్లీలీటర్లను ఎకరా నికి పిచికారీ చేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్ప డితే బోరాక్స్ 1.50గ్రాములను లీటరు నీటికి కలిపి చల్లాలి. తడి వాతావరణం వల్ల పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగు తుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.50గ్రాము లను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అని ఆయన అన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో మొంథా తుఫాన్ బీభత్సం

### - 6640 ఎకరాల పంట నీటి పాలు

### - 3700 రైతు కుటుంబాల్లో ఆవేదన







భీమదేవరపల్లి, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంపై మొంథా తుఫాన్ ఆగ్రహం చూపింది. బుధవారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. చెరువులు, వాగులు పొంగిపొర్లి రహదారులు తెగిపోయాయి. పలు చెరువులు తెగిపోవడంతో పోలీసులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. కొత్తకొండ చెరువు కట్ట ప్రమాదంలో ఉండటంతో భయాందోళన నెలకొంది. సుమారు 6640 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు దెబ్బతిన్నాయని, 3700 మంది రైతులు రోడ్డున పడ్డారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. భీమదేవరపల్లి మండలంలో 25 ఇళ్లలోకి నీరు చేరడంతో, ప్రజలను అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలల్లో అధికారులు పునరావాసం కల్పించారు. మండల వ్యాప్తంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, 26 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. కొప్పూరు, మల్లారం గ్రామాల్లో 5 పశువులు మృతి చెందాయి. మొత్తం 94 చెరువులు ప్రమాదంలో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## మొంతాన్ తుఫాన్ తో నష్టపోయిన రైతు







నల్ల బెల్లి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : నల్లబెల్లి నల్లబెల్లి మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ తన సొంత భూమి రెండు ఎకరాలలో పత్తి మరియు కౌలుకు తీసుకున్న ఆరు ఎకరాల భూమిలో మొక్కజొన్న వరి వేశారు .బుధవారం తుఫాన్ తో కురిసిన వర్షానికి గాలికి పంట మొత్తం భూమికి నేలమట్టం అయినది. దీనితో సదరు కుటుంబం దుఃఖముతో బోరు మంది. ఆరుగాలం పండించిన పంట చేతికి రాలేక పోయినది తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు ప్రభుత్వం నుండి మాకు తగిన పంట నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరారు.

# మొంథా తుఫాన్ దాటికి నేల రాలుతున్న పంటలు

- తుఫాన్ దెబ్బతో వందల ఎకరాల్లో నేలకొరిగిన వరి పంట
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు వేడుకోలు
- కొనుగోలు కేంద్రాలను పట్టించుకోని అధికారులు



బచ్చన్నపేట అక్టోబర్30 మేజర్ న్యూస్ (సూర్య) : భారీ వర్షాలు కురుస్తూ వరి ధాన్యం నీటిపాలైతున్నా ప్రభుత్వం అధికారులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేకుండా పోతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక, ధాన్యాన్ని కొనుగోలు చేయక రైతులను అధోగతి పట్టిస్తున్నారు. కొనుగోలు కేంద్రానికి వారం రోజుల క్రితం వరిధాన్యం తీసుకువచ్చిన దానిని తూకం వేసి కొనే నాథుడే లేకుండా పోయాడు. రెండు రోజుల క్రితంనుండి కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసిపోగా, మళ్లీ బుధవారం ఉదయం నుంచి రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామాలలో ఐకెపి మరియు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, సిబ్బంది రైతులు పండించిన వడ్ల గురించి శ్రద్ధ వహించకపోవడంతో మాచర్ వచ్చిన తూకం వేయకపోవడంతో తుఫాను దెబ్బతో వడ్లు అన్ని కొట్టుకపోవడంతో పాటు టార్పిన్ పరదాలు రైతులకు సకాలంలో అందజేయకపోవడంతో వడ్ల కుప్పలు తడిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల ఐకెపి పిఏసి సెంటర్లలో వారం రోజుల నుండి వచ్చిన మ్యాచర్ వడ్లను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కోరారు.కేశిరెడ్డి పల్లె ఐకెపి సెంటర్లో నిన్నటి వర్షం వల్ల ఎండిన వరి ధాన్యము తడిసి ముద్దయి వచ్చిన మ్యాచరు కూడా పోయింది ప్రభుత్వము వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని కూడా వెంటనే కాంటాలు చేయించి వెంటనే వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు వెంటనే తరలించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. గత నెల13 నుండి ఐకెపి మరియుపీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నేటి వరకు కొనుగోలు జరపకపోవడం శోచనీయమని రైతులు వాపోయారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు కోసిన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావడం జరిగింది. కేంద్రానికి తీసుకువచ్చి వారం రోజులు గడుస్తున్న అధికారులు, సిబ్బంది కొనుగోలు చేయడమే కాదు కనీసం తూకాలను కూడా ఏర్పాటు చేయలేదు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని కనీసం టార్పాలిన్లను పంపిణీ చేయడంలో కూడా విఫలమయ్యారు. మొంథా తుఫానుకు కురిసిన భారీ వర్షానికి రైతులు తీసుకువచ్చిన వారి ధాన్యం పూర్తిగా నీటిపాలైంది. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే వడ్లను రైస్ మిల్ కు తరలించే ప్రక్రియ ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



# పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- తడిచిన ప్రతి ధాన్యం గింజలు ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 50,000 రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి
- సిపిఎం నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య

పాలకుర్తి అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని తడిసిన ప్రతి ధాన్యం గింజలను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో వర్షానికి నేలమట్టమైన వరి పంటలను సిపిఎం బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయాన అకాల వర్షాలు మొంత తుఫాను వలన వరి, పత్తి పంటలు భారీగా నష్టపోయాయని తెలిపారు.రైతులు పెట్టుబడులు మొత్తం పెట్టి వరి పంటలు కోతకు వచ్చే సమయాన నీటిలో మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారన్నారు.దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారులికోత దశలో ఉన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నడంతో ఎకరాకు లక్ష రూపాయల వరకు లాభం వచ్చేలా పంట నీళ్లల్లో కలిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు.తుఫాను నష్టాన్ని అంచన వేసి రైతులకు చిరు వ్యాపారులకు, ఉపాధి కోల్పోయిన కూలీలకు తక్షణ పరిహారం చెల్లించాలని అలాగే ధంసమైన రోడ్లు పునర్మించాలని కూలిన గృహాల వారికి సహాయం అందించాలని ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి ఇవ్వాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెల్లి సంపత్, బి.కుమార్, బి.వెంకన్నబి.రమేష్, రాజు, బక్క కొమురయ్య, సామయ్య,ఏలిమెనెటి కుమార్ పాల్గొన్నారు.





## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎంపీడీవో విజయ



దంతాలపల్లి,అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుపాన్ దృశ్య గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో విజయ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా గ్రామాలలో వెంటనే పారిశుధ్యం,క్లోరినేషన్ పనులను ప్రారంభించాలని,నీటి సరఫరాకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయం చూడాలన్నారు. పారిశుధ్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి మెరుగైన పనుల కోసం చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో వ్యాధులు రాకుండా అరికట్టాలన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు గ్రామాల్లో నిరంతరం పారిశుధ్య చర్యలు తీసుకోవాలని,ఎక్కడ పొరపాట్లు లేకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ అఫ్జర్ పాషా,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి



దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన ఉప్పుల అంజయ్య తండ్రి సోమయ్య కు చెందిన పాడిగేదె గురువారం మండల కేంద్రంలోని కొత్తవాడ పరిధిలో మర్రి పట్టాభి రాంరెడ్డి వ్యవసాయ భూమిలో మేత మేసుకుంటూ వెళ్ళి గాడిలో ఉన్న నీళ్లను తాగడానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు ఆ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల పశువైద్యాధికారి ఏ. స్వర్ణశిల్ప విద్యుత్ లైన్మెన్ నరసయ్య, అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని వివరాలు సేకరించి రైతుకు ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేస్తామని వెల్లడించారు.

## వర్షం వరద ఇల్లు వాకిలి బురద



ఇనుగుర్తి అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వరద నీరు చేరడంతో గబ్బెట వెంకటలక్ష్మి ఇల్లు వాకిలి పూర్తిగా బురదమయమై ఇంట్లో ఉండడానికి వీలు లేకుండా అస్తవ్యస్తంగా మారింది. గత సంవత్సరంలో ఇదే మాదిరి భారీగా వర్షం కురవడంతో గబ్బెట వెంకటలక్ష్మి ఇల్లు పూర్తిగా నేలమట్టం అయిపోయింది. సంబంధిత అధికారులు ఆనాడు బాధితురాలి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం మరియు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.నష్టపరిహారం కింద 16,000/- రూపాయలను అందజేశారు. అయితే కలెక్టర్ ఆదేశాల అనుసారం ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాలో బాధితురాలు పేరుని చేర్చి ఆ తర్వాత కొన్ని అనివార్య కారణాల వల్ల గబ్బెట వెంకటలక్ష్మి పేరును ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితా నుండి తొలగించారు. ఇప్పటికైనా రెండవ జాబితాలో తమ పేరును చేర్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటుంది.

# మొంథా తుఫానుకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



## - సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

బచ్చన్నపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుఫాను వల్ల నష్టపోయిన పత్తి వరి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బచ్చటపేట మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం బృందం పత్తి వరి ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పత్తి పూర్తిగా తడిసి తీయలేని పరిస్థితి ఏర్పడిందని అలాగే కోతకొచ్చిన వరి పూర్తిగా నేలకొరిగిందని ఐకెపి సెంటర్లలో రైతుల పోసినటువంటి వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వ అధికారులు కొనుగోలు చేయాలని వారికి తగినటువంట వరి ధాన్యం సంచులను వెంటనే అధికారులు అందించి కొనుగోలు చేయాలని కోరారు నేలకొరిగిన పంటలను వ్యవసాయ అధికారులు సందర్శించి అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలన్నారు వరి పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనిచో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సందర్శన కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడెం రాములు,మినలాపురం ఎల్లయ్య,బైరగోని బలరాములు రామగళ్ళ అశోక్, గంగరబోయిన సమ్మయ్య, బోడపట్ల బాలరాజు, ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇమ్మడి బుచ్చిరెడ్డి, ఆగ్రాజు రాములు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించడంలో ఎమ్మెల్యే చొరవ చూపాలి

### - తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందేలా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ చూపాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు జరిగిన పంట నష్టం సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు ధైర్యాన్ని ఇవ్వాలని పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అనారోగ్యం పాలై వ్యక్తి మృతి



ఆత్మకూరు అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యానికి గురైన తనుగుల ప్రభాకర్ మృతి చెందినట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తనుగుల ప్రభాకర్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యులు వివరణ కోరగా ఇటీవలే జాతీయ రహదారి (163) పై ఇండియన్ ఓవెర్సెస్ బ్యాంకు ఎదుట గుర్తు తెలియని కారు గుద్దడంతో అప్పటి నుండి తనుగుల ప్రభాకర్ అనార్యోగ్యనికి గురై మరణించాడని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైన అధికారులు తనుగుల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేయాలనీ వేడుకుంటున్నారు..

## వరద బాధితులకు ఆహారం మంచినీళ్ల బాటిళ్లు అందజేసిన ఏనుగుల రాకేష్ రెడ్డి



కాజీపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సానికి లోతట్టు ప్రాంతాల ప్రజలను కలుసుకొని తగు సదుపాయాలు కల్పించి వారికి ఆహారం మరియు మంచినీటి అందించిన ఏనుగుల రాకేష్ రెడ్డి. ఉదయం నుండి తన బృందాలతో కలిసి వరదల్లో చిక్కుకున్న బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం తో పాటు రాత్రి వేళల్లో కూడా భోజనం మరియు మంచినీటి సదుపాయం అందిస్తూ మరీ లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను బుల్డోజర్ల సహాయంతో వారి వద్దకు వెళ్లి వారిని క్షేమంగా సురక్షిత ప్రాంతాలకు తరలించి వస్త్ర మరియు భోజన సదుపాయాలు అందించిన ఏనుగుల రాకేష్ రెడ్డి వారి బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే





నడికూడ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను పరకాల ఎమ్మెల్యే ఎవరు ప్రకాష్ రెడ్డి పరిశీలించారు.గురువారం నడికుడా మండలం ముస్తాలపల్లి గ్రామం దర్గా వద్ద దామెర మండలం పసరగొండ క్రాస్ వద్ద ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని,సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టపోయి మొంథా తుఫాన్ ప్రభావంతో బాధపడుతున్నారని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

### - రైతు నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



ఆత్మకూరు అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ ప్రభావంతో వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం సందర్శించారు.ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామాల్లో తుఫాన్ ధాటికి నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి రైతుల ఆవేదన విని, పంట నష్టానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు ప్రతి రైతు నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు.“రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కష్టించి పండించిన పంట చేతికి రాకముందే తుఫాన్ ధాటికి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుంది,” అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- చేతికి వచ్చిన పంట చేజారి పాయే
- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- రైతులకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి
- పాలకుర్తి మండలంలోని 5 వేల నుంచి 6 వేల ఎకరాల నష్టం జరిగింది
- విచారణ జరిపి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి



పాలకుర్తి అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలి,ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారని,తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డిలు అన్నారు.గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గూడూరు, బమ్మెర,ఈరవేన్ను,వావిలాల, పలు గ్రామాలలో పర్యటించి, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద ఎకరాకు 50వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పత్తి మొక్కజొన్న వరి ఇతర పంటలు తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.మొంథా తుఫాను ప్రభావం తెలంగాణ రాష్ట్రాన్ని తాకడంతో.. గత రెండు రోజులుగా ఎడవితెరిపి లేకుండా కూర్చున్న భారీ వర్షాలకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.రైతుల కల్లాలలో, ఐకెపి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు.పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులకు కంటనీరే మిగిలిందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయించాలన్నారు.పంట నష్టం జరిగిన రైతులందరికీ నష్టపరిహారం అందించే దిశగా ప్రభుత్వం కృషి తీసుకోవాలని వాళ్లు కోరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ వైస్ ఛైర్మన్ కారుపోతుల వేణు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, నాయకులు నక్క నాగయ్య, పులి ఐలోని, గుండె రాములు,కత్తి సైదులు, సోమేశ్వరరావు, రాజేంద్ర చారి, కోల నారాయణ, శాంతయ్య,ముత్తోజు రాము, రాజుమహమ్మద్ వెంకటేశ్వర్లు,ఉప్పల సాయి తదితరులు ఉన్నారు.



# చెరువుకు బుంగ..

## - యుద్ధ ప్రాతిపదికన చర్యలు





దేవరుప్పుల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ ప్రభావంతో దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ చింతల చెరువుకు బుంగ పడి కొద్దికొద్దిగా చెరువు నీళ్లు బయటకు రావడం చెరువు కట్టపై నుండి నీరు జాలు వారుతుండగా గమనించిన గ్రామస్తులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎమ్మార్వో ఆడెపు అండాలు ఆదేశాల మేరకు జిపిఓ అజీముద్దీన్ ఇరిగేషన్ ఏఈ విద్యాసాగర్ వెంటనే స్పందించి జెసిబి సహాయంతో చెరువు కట్టకు పడిన బుంగను స్థానిక రైతులు పంచాయతీ సిబ్బందితో కలిసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి చెరువు కట్టకు పడిన బుంగను పూడ్చారు. బుంగ పడ్డ విషయాన్ని రైతులు గమనించకపోతే భారీ ప్రమాదం సంభవించేదని చెరువు కింద ఉన్న వందల ఎకరాల పొలాలతో పాటు ప్రాణ నష్టం జరిగి ఉండేదని పలువురు పేర్కొన్నారు. సహాయక చర్యలు చేపట్టిన వారిలో పంచాయతీ కార్యదర్శి ఖాజా నసీరోద్దీన్ కారోబార్ సుధాకర్ రెడ్డి గ్రామ రైతులు పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చేతికొచ్చిన పంట పొలాలు నీటి పాలు

- మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలు.
- రైతులకు కన్నీరు మిగిల్చిన మొంథా
- నేల కోరిగిన వరి పంట
- వరి, పత్తి ,మొక్కజొన్న రైతులకు కోలుకోని దెబ్బ



కొత్తగూడ, అక్టోబర్ 30, (మేజర్ సూర్య (న్యూస్) మొంథా తుఫాన్ తో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో చేతికి అందిన పత్తి, వరి మొక్కజొన్న పంటలు ఇలా వర్షార్పణంతో నేల పాలు కావడంతో అన్నదాతలు ఆక్రందన అంతా ఇంత కాదు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి వరి పంటలు పండించామని, మరో 15 రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో మొంథా తుఫాను దెబ్బకు రైతుల ఆశలన్నీ నీరుగారిపోయాయి. కోతలు కోసి కల్లాలకు చేర్చి నూర్పళ్ళు పెడదామన్న తరుణంలో ఇలా తుపాను రూపంలో తమ పంటలు పూర్తిగా నేలకు ఒరిగి చాపల ఉండడం, ఎకరాకు 20వేలకు పైగా పెట్టుబడి పెట్టి ఇంటికొచ్చే తరుణంలో మాయదారి తుఫానుతో వరి పంట నేల కు ఒరగడంతో అన్నదాతలు కన్నీటిపర్యంతమవుతున్నారురైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. మండలంలోని పోగుళ్ళపల్లి, ఓటాయి, రామన్నగూడెం, తండా ముష్మి జంగవాని గూడెం గ్రామాలలో పంట పొలాలునీటమునిగి.నేలకొరిగాయని, చేతికొచ్చిన పంట నీళ్ల పాలు అవడంతో పంట నష్టపోయామని ఎకరాల్లో పత్తి వరి పంట మునిగిన రైతులు బోరున విలపించారు. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించాలని మండల రైతులు కోరుతున్నారు.







# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



డోర్నకల్ అక్టోబర్30: మేజర్ న్యూస్ (సూర్య) డోర్నకల్ మండలంలోని వర్షం ప్రభావిత ప్రాంతాలలో మరియు డోర్నకల్ రైల్వే స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ పర్యటించారు.ప్రయణికులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగాకుండా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు